


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 22 ఆగష్టు 2024 11పేజీలు


## వీఆర్వో వ్యవస్థకు

# పచ్చజెండా..!




2లో..





- ధరణి పోర్టల్‌కు మంగళం
- భూమాత ఏర్పాటుతో వీఆర్వో వ్యవస్థ తెర పైకి..!
- క్షేత్రస్థాయిలో వీఆర్వోలకే మళ్లీ అధికారాలు
- రంగం సిద్ధం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

సూర్య, తాల్వ, శ్రీరాంపూర్

### కరీంనగర్ పట్టణంలో యువకుడి

## దారుణ హత్య



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పట్టణంలో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. పట్టణంలోని కార్ఖానగడ్డ ప్రాంతనికి చెందిన ముజాహిద్(40)ను అదే ప్రాంతానికి చెందిన సుఫియాన్ అనే వ్యక్తి నిర్మాణంలో ఉన్న ఒక భవంతిలో మంగళవారం అర్ధరాత్రి బండరాయితో మోది హత్య చేశాడు. బుధవారం విషయం తెలిసిన పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం ఆసుపత్రి తరలించారు. అనంతరం ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

### గురుకుల పాఠశాలలో

## సమస్యల పరిష్కారానికి కృషి



- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

సూర్య, రాయికల్

రాయికల్ మండలం అల్లిపూర్‌లోని సింగరావుపేట్ మహాత్మా జ్యోతి బాపులే గురుకుల పాఠశాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీచేశారు. జగిత్యాల, మెట్‌పల్లి ఆర్.డి.ఓతో కలిసి జిల్లా కలెక్టర్ గురు కుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)



### ఇందిరా మహిళా శక్తితో

## మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం


2లో..


- 165 మహిళా సంఘాలకు 20.67 కోట్ల బ్యాంక్ లింకేజ్ యూనిట్ల పంపిణీ
- అభివృద్ధి లో ఆదర్శవంతంగా మంధనిని తీర్చిదిద్దుతాం
- 13.95 కోట్లతో 7 ప్యాకేజీలలో అభివృద్ధి పనులు
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

సూర్య మంథని

### స్థానిక సమస్యలను గాలికి వదిలేసి


2లో..


## నిత్యం విదేశీ పర్యటనలు చేస్తున్న గంగుల

సూర్య కరీంనగర్ ప్రతినిధి



# వీఆర్వో వ్యవస్థకు పచ్చ జెండా..!

**సూర్య, జిల్లా శ్రీరాంపూర్**

మళ్లీ గ్రామాల్లో వీఆర్వో వ్యవస్థ మొదలు కానుందా.. అంటే.. అవున నేల రాష్ట్ర ప్రభుత్వం సంకేతాలు ఇస్తుంది. ధరణి పోర్టల్ ను మంగళం పాడుతూ.. భూ మాతను తెరపైకి తీసుకురావడంతో గ్రామాల్లో వీఆర్ఓ వ్యవస్థ తిరిగి ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే మళ్లీ భూములకు సంబంధించి క్షేత్రస్థాయిలో వీఆర్వోలకే అధికారాలు దక్కనున్నాయి.

**వీఆర్వోల అవసరం లేదన్న కేసీఆర్...**

గత తెలంగాణ ప్రభుత్వం సాదా బైనామాలతో ధరణి పోర్టల్ ను తీసుకువచ్చి భూముల పట్టాలు చేసిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో వీఆర్ఓల అవసరం లేదంటూ ఆ వ్యవస్థను పూర్తిగా రద్దు చేసింది. వీఆర్ఓలను పంచాయతీ రాజ్, ఇతర శాఖలకు వారి స్థాయిని, సీనియార్టీ ప్రాతిపదికన బదిలీ చేశారు. గతంలో రెవెన్యూ శాఖలో కీలక పాత్ర పోషించిన వీఆర్వోలను తిరిగి ఉపయోగించుకోవాలని ఆలోచనతో ప్రభుత్వం యోచిస్తుండడంతో మళ్లీ వీఆర్వో వ్యవస్థకు జీవం రానుంది. రెవెన్యూ శాఖకు సంబంధించిన లెక్కలు , ఇతర సమాచారం వీఆర్ఏలు, వీఆర్వోలకు తెలుసనే యోచనతో తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుండటమే ఇందుకు కారణంగా పలువురు భావిస్తున్నారు. ధరణి పోర్టల్ ను రద్దు చేసిన తర్వాత కొత్తగా తీసుకొచ్చే భూమాత పోర్టల్ సక్సెస్ కావాలంటే తప్పనిసరిగా గ్రామాల్లో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారి ఉండాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కొత్తగా నియమించడం కన్నా గతంలో పనిచేసి వివిధ శాఖలకు అలాట్మెంట్ అయినా వీఆర్వోలు, వీఆర్ఏలను తిరిగి తీసుకొచ్చి మళ్లీ నియమించనున్నారు.

**గతంలో పట్వారి వ్యవస్థను రద్దు చేసిన ఎన్టీఆర్..**

ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రభుత్వ హయాంలో పట్వారి వ్యవస్థను రద్దు చేసి వీఆర్వో వ్యవస్థను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో రెవెన్యూ రికార్డులకు సంబంధించి పూర్తి బాధ్యతలను వీఆర్వోలకు అప్పగించారు. ప్రత్యేక తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కూడా గ్రామాల్లో వీఆర్వో వ్యవస్థ కొనసాగినప్పటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికైన కెసిఆర్ రెండోసారి అధికారంలోకి వచ్చాక వీఆర్వో వ్యవస్థను పూర్తిగా తొలగించారు.




**వ్యతిరేకత వల్లే రద్దు చేసిన గత ప్రభుత్వం..**

గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పనిచేసిన గ్రామ రెవెన్యూ అధికారుల పనితీరు పట్ల ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత రావడం వల్లే గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ వ్యవస్థను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో భూముల సమస్యల పరిష్కారం, భూముల బదలాయింపు తదితర ప్రక్రియలో వీఆర్వోలు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ప్రభుత్వానికి నివేదికలు వెళ్లినట్లు సమాచారం. నివేదిక ఆధారంగా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన అప్పటి సీఎం కేసీఆర్ వీఆర్వో వ్యవస్థ రద్దుకు మొగ్గు చూపారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేతులు మారడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను తిరిగి పునరుద్ధరించేందుకు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**కాంగ్రెస్ వచ్చాక పునరుద్ధరణకు శ్రీకారం..**

వీఆర్వో వ్యవస్థ ఏర్పడినప్పుడు పలు సమస్యలు ఎదురయ్యాయి. కొత్తగా వచ్చిన వీఆర్వోలకు రెవెన్యూ పరంగా భూమి రికార్డులపై సరైన అవగాహన లేకపోవడంతో కొన్ని సమస్యలు ఎదురయ్యాయి. వాటిని చక్కపెట్టుకుని వీఆర్వో వ్యవస్థను బలోపేతం చేశారు. అయితే కేసీఆర్ ప్రభుత్వం వీఆర్వోలపై వచ్చిన ఆరోపణలను దృష్టిలో పెట్టుకొని వీఆర్వో వ్యవస్థను రద్దు చేసింది అప్పటికే వీఆర్వోలు పదేళ్లకు పైగా సీనియార్టీతో ఉన్నారు. కొంతమందికి పదోన్నతులు కూడా లభించాయి. కొత్తగా వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించి వీఆర్వోలుగా ఎంపిక చేశారు. వీఆర్ఏలకు రెవెన్యూ రికార్డులపై పూర్తిస్థాయిలో అవగాహన లేక కొన్ని సమస్యలు ఎదురయ్యాయి. వీఆర్వోలు కూడా అదే మండలంలోని ఏదో ఒక పోస్టులో ఉండటంతో వాటిని సరి చేసే బాధ్యతలు తహసిల్దారులు పాత వీఆర్ఓలకు అప్పగించారు. తాజాగా వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించడం వల్ల వారిని వీఆర్వోలుగా తీసుకుంటారా.. రెవెన్యూ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించి తీసుకుంటారా.. అనే చర్చ సాగుతోంది. ఇప్పటికే వారు వేరు వేరు శాఖల్లో సీనియర్ అసిస్టెంట్ల స్థాయిలో ఉన్నారు. వీఆర్ఓలను వెనక్కి పిలిపించి రెవెన్యూ శాఖలో సర్దుబాటు చేయాలంటే కొత్త సవాళ్లు ఎదురవుతాయని రెవెన్యూ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

**మళ్లీ వచ్చేందుకు వీఆర్వోల ఆసక్తి..**

కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరిస్తామని ప్రకటించడంతో వీఆర్వోలు కూడా తమ పాత స్థానాలకు రావడానికి ఆసక్తితో ఉన్నట్లు సమాచారం. వీఆర్వోలకు రెవెన్యూ శాఖలో ఉన్న స్వేచ్ఛ శాఖ పరమైన పనులపై ఉన్న అవగాహన ఇతర శాఖలో లేకపోవడం కొంత ఇబ్బందిగా ఉంటూ ఫీల్ అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తిరిగి వెనక్కి రప్పిస్తే రావడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అయితే వీఆర్వో వ్యవస్థ ఏర్పాటు పై కొంత సానుకూలత కొంత వ్యతిరేకత రెండు విధాల అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రెవెన్యూ రికార్డు పరంగా వీఆర్వో వ్యవస్థను ఏర్పాటు చేస్తే గ్రామస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తారని అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ధరణి పోర్టల్ కంటే ముందు సాదా బైనామాలను డివైడ్ చేస్తూ పట్టాలు జారీ చేసిన సందర్భంలో రెవెన్యూ వ్యవస్థను వీఆర్వో వ్యవస్థనే భ్రష్టు పట్టించిందని రైతులు వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలని పట్టుదలతో ఉన్నట్లు సమాచారం. దీంతో మళ్లీ గ్రామాల్లో వీఆర్వో వ్యవస్థకు జీవం రానుంది.

# ఇందిరా మహిళా శక్తి తో మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

**సూర్య, మంథని**

మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపొందించిందని, మహిళలు వ్యాపారాలలో రాణించి గొప్పగా ఎదగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథనిలో అభివృద్ధి పనుల శంకుస్థాపన, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 24 లక్షల 50 వేల రూపాయలతో మంథని పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు కొనుగోలు చేసిన 3 స్వచ్ఛ ఆటో లను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, అభివృద్ధిలో మంథని పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 13 కోట్ల 95 లక్షల రూపాయలతో 7 ప్యాకేజిలతో మంథని పట్టణం లోని ప్రతి వార్డుకు సిసి రోడ్లు, సిసి డ్రైన్లు కల్పించేలా శంకుస్థాపన చేసుకున్నామని, ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. మంథని పట్టణంలో నూతన పురపాలక భవనం, సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం మొదలగు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు దిశగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,పేదలకు గృహావసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వంటి పలు పథకాలను అమలు చేశామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం రూపొందించిందని, వచ్చే 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల బ్యాంకు రుణాలు అందజేసి మహిళలచే వివిధ వ్యాపార వాణిజ్య యూనిట్ల స్థాపనకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మంథని ప్రాంతంలో 40 లక్షల వ్యయంతో 25 మహిళా సంఘాలచే మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుతం 165 మహిళా సంఘాలకు 20 కోట్ల 67 లక్షల బ్యాంక్ లింకేజీ రుణం పంపిణీ చేస్తున్నామని, వీటిని మహిళలు వినియోగించుకుని వ్యాపార రంగంలో ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు విషయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి సూచించారు. ఒక సంవత్సర కాలంలో క్వాలిటివ్ చేంజ్ రావాలని, స్వశక్తి మహిళా సంఘాల రుణాలు సద్వినియోగం అయ్యే విధంగా ప్రణాళికబద్ధంగా పనిచేయాలని మంత్రి సూచించారు. ఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంగా అభివృద్ధి పనులు చేపట్టకపోవడం వల్ల మంథని వెనుక బడిందని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. మంథని పట్టణంలో నేడు ప్రారంభించిన 3 స్వచ్ఛ ఆటోలను వినియోగిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగుపడే విధంగా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలను గాలికి వదిలేసి నిత్యం విదేశీ పర్యటనలు చేస్తున్న గంగుల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఓట్లేసి గెలిపించిన పాపానికి నమ్ముకున్న కరీంనగర్ ప్రజలకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అందుబాటులో ఉండకుండా స్థానిక సమస్యలను గాలికి వదిలేసి నిత్యం విదేశీ పర్యటనలు చేయడం హైదరాబాద్ ఢిల్లీకి తిరగడం వరకే పనిగా మారిందని ప్రతిపక్ష హోదాలో స్థానిక సమస్యలపై ప్రభుత్వంపై ఒక్కగానొక్క విమర్శ చేయకుండా నోరు మూసుకొని ఉండటంలో ఆంతర్యం ఏమిటో, స్పష్టం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుగ్గిళ్ళపు రమేష్ మాట్లాడారు. బిజెపి పార్టీని కేంద్రమంత్రి బండి సంజయ్ నీ విమర్శించడం ఆపి కరీంనగర్ నగర అభివృద్ధి పై దృష్టి సారించాలని సూచించారు. ఓటు వేసిన పాపానికి ప్రజలు నేడు గోసపడుతున్నారని కరీంనగర్ నియోజకవర్గంలో వందలాది సమస్యలు తిష్ట వేసి ఉన్న అట్టి సమస్యల పరిష్కారానికి గెలిచినప్పటి నుండి ఎమ్మెల్యే ఎంత మేరకు ప్రజల్లో తిరిగి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. కరీంనగర్ ఎమ్మెల్యే అధికారిక వాట్సాప్ గ్రూపులో జగిత్యాల జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఇతర టిఆర్ఎస్ నేతలకు సంబంధించిన పత్రిక ప్రకటనలు వస్తున్నాయి తప్ప ఎమ్మెల్యే వి ఏ ఒక్క ప్రభుత్వంపై విమర్శ చేసినట్టుగానే ప్రజా సమస్యలపై స్పందించినట్టుగానే కనిపించకపోవడం దారుణం అన్నారు. ఎమ్మెల్యే అసలు ఏ పార్టీలో ఉన్నది కూడా అర్థం కాకుండా ప్రస్తుత వ్యవస్థ తయారయిందని ఆరోపించారు. ఉనికి కోసం ఉబలాటపడే నాయకుడు వెలిచాల రాజేందర్ రావు అని పసలేని పనికిమాలిన విమర్శలు చేస్తూ తాను తవ్వుకున్న గోతిలో తానే పడుతున్నట్లు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. బిజెపిని విమర్శిస్తేనే నీకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి వస్తుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయించే దమ్ము రాజేంద్ర రావుకు ఉందా అని ప్రశ్నించారు. ఆసరా పెన్షన్ల పెంపు ఎప్పుడు చేస్తారని పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ జరగలేదని కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం సంగతి ఏందని పేదలకు పక్కా ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ ఆర్థిక సాయం కి సంబంధించిన ప్రకటన ఎప్పుడు అమలవుతుందని ఇలా చెప్పుకుంటూ పోతే ఇన్నోవా హామీలు ఉన్నాయని వాటిని అమలు చేయించకుంటే నిత్యం బిజెపిని విమర్శించే రాజేంద్ర రావు కరీంనగర్ లో ప్రజా గ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# గురుకుల పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి

*(మొదటి పేజీ తరువాయి)*

కలెక్టర్ గురుకుల పాఠశాలలోని పరిసర ప్రాంతాలను, గదులను పరిశీలించి, విద్యార్థుల స్థితి గతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు.ఇందులో భాగంగా గురుకుల పాఠశాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్లకు డోర్ లను,మెస్ డోర్స్,చిన్న చిన్న మరమ్మతులను చేయించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే గురుకుల పాఠశాలలో డైనింగ్ హాల్ షెడ్ నిర్మాణానికి ఎస్టిమేషన్ సమర్పిస్తే, నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.విద్యార్థులకు విద్యా,ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో మౌలిక వసతులతో పాటు,ఇతర సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నదని ఆయన అన్నారు.రానున్న రోజుల్లో గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతులతో పాటు,నాణ్యమైన విద్యా ప్రమాణాలు విద్యార్థులకు అందుతాయని ఆయన పేర్కొన్నారు.వీరి వెంట జగిత్యాల ఆర్.డి.ఓ మధు సుధ న్,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్,జిల్లా సంక్షేమ అధికారి నరేష్,బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎల్. సాయిబాబా,ఎంపీడీవో చిరంజీవి, తహసిల్దార్ ఖయ్యూం, ఎంపీఓ. సుష్మ,ఏపీవో దివ్య,గురుకుల పాఠశాల జిల్లా కో-ఆర్డినేటర్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్నిపర్ డాగ్ తో పోలీసుల తనిఖీలు

**సూర్య, జగిత్యాల**




జగిత్యాల డిఎస్పి రఘు చందర్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్ వేణుగోపాల్ బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఏరియాలో, బస్టాండ్ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తుల వద్ద , ఇతర ప్రయాణికుల వద్ద ఆగి ఉన్న బస్సులలో ప్రయాణికుల వద్ద స్నిపర్ డాగ్ తో తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు ఏవైనా రవాణా జరుగుతుందో అని స్నిపర్ డాగ్ తో తనిఖీలు నిర్వహించినట్లు సిఐ తెలిపారు. ఇట్టి తనిఖీల్లో జగిత్యాల పట్టణ ఎస్ఐలు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు నగర ప్రజలకు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కరీంనగర్ నగరపాలక సంస్థ నూతన కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ ఐఏఎస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం రోజు ఉదయం కమీషనర్ గా పూర్తి స్థాయి బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు ఇంచార్జ్ కమీషనర్ గా పని చేసిన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ నూతన కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ కి బాధ్యతలు అప్పగించడంతో ఫైల్ సంతకం చేసి కమీషనర్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ప్రఫుల్ దేశాయ్ నూతన కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ కి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. మరో వైపు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ కు నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఇంజనీరింగ్ సెక్షన్ ఈఈ యాదగిరి, డీఈవో, ఏఈలు, రెవెన్యూ సెక్షన్ ఆర్వో ఆంజనేయులు, గణేష్, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఇంచార్జ్ డీసీపీ వేణు, టీపిబివో లు, పలువురు ఉద్యోగులు పూల మొక్కలు, పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులతో మాట్లాడుతూ... వివిధ సెక్షన్ల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ ఐఏఎస్ విలేకరులతో మాట్లాడుతూ.... ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో స్మార్ట్ సిటీ మరియు ఇతర గ్రాంట్స్ అభివృద్ధి పనుల పై ప్రత్యేక దృష్టి పెడతామని... పెండింగ్ అభివృద్ధి కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయ్యే విధంగా కృషి చేసి... నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రధాన నగర ప్రజలకు కావల్సిన త్రాగు నీటి సరఫరా, పారిశుధ్యం మెరుగు పరచడంలో ప్రత్యేక చొరవ చూపిస్తామన్నారు. నిత్య కృత్యం గా నడిచే ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కృషి చేస్తామని... నగరపాలక సంస్థ కు స్వచ్ఛతలో మంచి ర్యాంకు సాధించేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం... పచ్చదనం పై ప్రత్యేక దృష్టి పెట్టి... నగరంలో మరింత పచ్చదనాన్ని పెంచుతామని తెలిపారు. స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు, వివిధ గ్రాంట్ల పనుల పై కూడ ప్రత్యేక చొరవ చూపుతామని నగరంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి... నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఈఈ యాదగిరి, డీఈలు, ఏఈలు, టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ విభాగం అధికారులు పలు సెక్షన్ల ఉద్యోగులు పాల్గొన్నారు.



# రైతులు రుణమాఫీ పై ఆందోళన వద్దు

**కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీలో ఆలస్యం జరిగిన రైతులకు రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని, ఎవరు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రెండు లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఇప్పటికే విడతల వారీగా వారి ఖాతాలో డబ్బులు జమ చేశామని, మరల రెట్టులు రుణాలు తీసుకునేందుకు అవకాశం ఇచ్చేలా తమ ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని, దీన్ని రైతులు గమనించాలని కోరారు. గత పదేళ్లలో రైతులు రుణమాఫీ పేరిట ఆగం అయ్యారని, ఇప్పు డిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీతో రైతులకు న్యాయం చేస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం లాగా లక్ష రుణమాఫీకి ఐదేండ్ల సమయం తీసుకోలేదని, అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ఇచ్చిన మాట తప్పకుండా రైతుల ఖాతాల్లో డబ్బులు ను జమ చేసిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవ ద్దని, సంబంధిత క్లస్టర్ వ్యవసాయశాఖ అధికారుల దగ్గరకు వెళ్లి పత్రాలను ఇస్తే వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందని అన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

**సూర్య సైదాపూర్**



మండలంలోని లస్మన్నపల్లి గ్రామంలో బుధవారం రోజున ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సామూహిక వనభోజనాలకు వెళ్ళారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దలు వనదేవతలకు పూజలు నిర్వహించి, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, వనదేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు పెసరు కుమారస్వామి ముదిరాజ్, వెన్నంపల్లి మహిళా మత్స్య పారిశ్రామిక శ్రామిక సహకార సంఘం అధ్యక్షురాలు నెల్లి వినీష, ఎఫ్ సి ఎస్ కార్యదర్శి పెసరు కొమురయ్య, డైరెక్టర్ అన్నవేణి చంద్రయ్య, పెసరు అశోక్, పెసరు శంకరయ్య, పెసరు వనమాల, పెసరు మంజుల, పెసరు అలేఖ్య, రేగుల లత, రేగుల సరోజన, రేగుల రజిత, తదితరులు పాల్గొన్నారు.

# లస్మక్కపల్లి లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల పరిధిలోని లస్మక్క పల్లి గ్రామానికి చెందిన యువకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ సేవా దృక్ఫథంతో ఊరు బాగుండాలని బుధవారం గ్రామ పంచాయతీ ఆఫీసులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో హెల్త్ క్యాంపునకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు. ఈ ఫ్రీ హెల్త్ క్యాంపునకు జనం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 'ఆదిత్య' ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఎండి ఫిజీషియన్, విజేతరెడ్డి ఛాతి వైద్య నిపుణులు, పి. సుందరి గైనకాలజిస్ట్ పేషెంట్స్‌కు తగు వైద్యం అందించారు. మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా, వారికి తగు వైద్య సూచనలు ఇవ్వడంతో పాటు మందులను సైతం ఉచితంగా అందజేశారు. తమ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన ఆదిత్య ఆసుపత్రి నిర్వాహకులు దేవేందర్‌రెడ్డికి, ప్రశాంత్ కి మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్ ఊరి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలువల శంకర్‌రెడ్డి, మొండయ్య, దాసారపు ఇసాక్, శ్రీను, రమేశ్, మురళి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత్ బంద్ విజయవంతం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణకు వ్యతిరే కంగా గురువారం చేపట్టిన భారత్ బంద్ ను విజయవంతం చేసినటువంటి ప్రతి ఒక్క మాల కుల స్థులకు అలాగే మాల ఉపకులాల నాయకులకు ధన్యవాదములు పేర్కొన్నారు.

## అధికారం పోవడంతో కేటీఆర్‌కు

# ఆత్మన్యూనత వ్యాధి సోకింది

-మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టినందుకు ఏసిపి కి ఫిర్యాదు

-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అధికారం పోవడంతో కేటీఆర్ ఆత్మ న్యూనతతో బాధ పడుతున్నాడనీ అప్పుడప్పుడు తుపాకి రాములిలా మాట్లాడుతున్నాడని అది ఎక్కువైతే అమెరికా అధ్యక్షున్ని అవుతా అని ప్రపంచానికి రాజుని నేనే అనే ప్రమాదం ఉందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. మళ్లీ మేమే అధికారంలోకి వస్తామని అనడం అందులో భాగమే అని నరేందర్ రెడ్డి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే డిస్కో డ్యాన్సులు, బ్రేక్ డ్యాన్సులు చేసుకోండని అనడం ఎంతో ప్రజాదరణ పొందుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చీప్ ముఖ్యమంత్రి అని కాంగ్రెస్ నాయకులు డిల్లీ గులాములు అని ఎక్స్ లో పోస్టు పెట్టడం వీటన్నిటి వల్ల ఎంతో మంది మనోభావాలు దెబ్బతిన్నాయని వెంటనే కేటీఆర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు విషయంలో వివాదాస్పద వాఖ్యలు చేయడాన్ని ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని తరిమి కొడుతారని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఒకే ఒక్క సారి ఇరవై అయిదు వేల రుణమాఫీ చేసిన వాళ్ళు ఏ ముఖం పెట్టుకొని రుణమాఫీ పై ధర్నాలు చేస్తారని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్, సమద్ నవాబ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, కుర్ర పోచయ్య, ఎండి చాంద్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దండి రవీందర్, లయక్, జీడి రమేష్, షబానా మహమ్మద్, మెరాజ్, సుదర్శన్, శిరీష్, కొట్టె ప్రభాకర్, మెతుకు కాంతయ్య, ముల్కల కవిత, తిరుమల, మహాలక్ష్మి, హసీనా, జ్యోతి రెడ్డి, రజితా రెడ్డి, అష్రఫ్, ఖలీల్, రాజ్ కుమార్, పెద్దిగారి తిరుపతి, షేహెన్షా, బషీర్, జిలకర రమేష్, ఆంజనేయులు, ఇమ్రాన్, యోనా, హనీఫ్, బషీర్, కీర్తికుమార్ పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు

**సూర్య తిమ్మాపూర్**



యువత గంజాయి, డ్రగ్స్ వంటి మాద కద్రవ్యాలకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసు కోవద్దని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె స్వామి సూచించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ మాదకద్రవ్యాలు మైనర్ డ్రైవింగ్‌లపై బుధవారం అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఒత్తిడి వల్ల లేక సరదాగా కోసమో సంతోషంతో అలవాటైన డ్రగ్స్ చివరకు దుఃఖం తోనే అంతమవుతుందని అన్నారు. డ్రగ్స్ వాడటం లేదా అమ్మడం చట్టప్ర కారం నేరమని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ 1985 ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఆదిత్య , హెడ్ కానిస్టేబుల్ గంగరాజు, బ్లూ కోర్టు సిబ్బంది మల్లికార్జున్, సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యపై మంత్రికి వినతి పత్రం అందజేసిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలములో అధిక విద్యుత్ లోడు వల్ల విద్యుత్ వినియోగ దారులు, వ్యవసాయ రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని రవాణా, బీసీ సంక్షే మ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను స్థానిక మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ కలిసి సమస్యను మంత్రి దృష్టి కి తీసుకెళ్లారు. ఈ మేరకు మంత్రికి వినతి పత్రం సమర్పిస్తూ, మంత్రితో మాట్లాడుతూ చిగురుమామిడి మండలములో మండల కేంద్రం, బొమ్మ నపెల్లి, సుందరగిరి, ఉల్లంపెల్లి గ్రామాలకు అధిక లోడుతో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం, వర్షాకాలములో బ్రేక్ డౌన్ కావడముతో వినియోగ దారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాక చిగురుమామిడి మండల కేంద్రం నాలుగు ఫీడర్లతో సంబంధం ఉండి చిన్న చిన్న చిరు జల్లులకే కరెంట్ అంతరాయం కలుగుతుంది. ఇట్టి సమస్యను గత 3,4 సంవత్సరాల క్రితమే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇలాంటి వలుసమ స్యల నివారణకు సుందరగిరి గ్రామములో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ 33/11 మంజూరు చేయాలని కోరారు. సబ్ స్టేషన్ కు కావాల్సిన అనుకూ లమైన స్థల సేకరణ కూడా జరిగిందని ఆయన అన్నారు. మంత్రి సాను కూలంగా స్పందిస్తూ విద్యుత్ అధికారులతో ప్రతిపాదనలు తయారు చేయా లని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మాత్యులు భట్టి విక్ర మార్కతో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

# వెంకటేశ్వర్లపల్లి లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో డాక్టర్ హిమ బిందు ఆధ్వర్యంలో జమ్మికుంట 5వ వార్డులో డాక్టర్ చందన ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ వైద్య శిబిరం నిర్వహించారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో 45 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ముగ్గురు జ్వరం ఉన్న వారి నుండి రక్త పూతల నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. అదే విధంగా జమ్మికుంట 5వ వార్డులో ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి, వారి నుండి రక్త పూతల నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల కొరకు ల్యాబ్ కి పంపించారు. అదే విధంగా గ్రామస్తులకి సీజనల్ వ్యాధుల గురించి, రక్త హీనత గురించి, పోషకాహారం గురించి, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి డాక్టర్ హిమబిందు, డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ%శ్%లో డాక్టర్ హిమ బిందు, డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్స్ సదానందం, రత్నకుమారి, 5వ వార్డ్ కౌన్సిలర్ పిట్టల శ్వేత రమేష్, ఏఎన్ఎం రజిత, ఆశా కార్యకర్తలు సువర్ణ, సుజాత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి - జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**సూర్య జగిత్యాల**



వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమ, రక్షణ, పోషణ చట్టం పకడ్బందీగా అమలవుతున్నదని వయోవృద్ధుల సంక్షేమ చట్టం ట్రిబ్యునల్ చైర్మన్,జగిత్యాల ఆర్డీవో పి.మధుసూదన్ అన్నారు.బుధవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో జాతీయ వృద్ధుల దినోత్సవం ను నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ సంక్షేమ రక్షణ చట్టం ,పిలుపు పుస్తకాలను జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ఆవిష్కరించారు.16 మంది విశిష్ట వయో వృద్ధులను, ఆరుగురు ఉత్తమ కొడుకులు కోడళ్ళను సన్మానించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ వయో వృద్ధులైన తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే 6 నెలలకు పైగా జైలు శిక్షతో పాటు జరిమానా విధించే వీలుందన్నారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వయోధికుల చట్టం పై అవగాహన సదస్సులు, కౌన్సిలింగ్ లు నిర్వహిస్తుండడం ను అభినందించారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వయోధికుల కోసం అన్ని మున్సిపాలిటీల్లో జిల్లా ,డివిజన్ ,మండల కేంద్రాల్లో డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వయోధికుల కేసుల పరిష్కారంలో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్ కుమార్ ,శ్రీనివాస్‌లు రాష్ట్రంలో నెంబర్‌వన్ గా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా కౌన్సిలింగ్ అధికారి పి.హన్మంత రెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయ ణ, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడీ రాజ్ మోహన్,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు కండ్లే గంగాధర్, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు దోనూరి భూమాచారి,వివిధ సంఘాల ప్రతినిధులు ఎం.డి.ఎక్బాల్, రాజ్ గోపాల్ చారి,సింగం గంగాధర్, మారుతీ రావు, హన్మాండ్లు, సింగం భాస్కర్, కొక్కు నారాయణ, మోతె గంగారాం, దిండిగాల విఠల్, సయ్యద్ యూసుఫ్, సింగం భాస్కర్,,కొండాపూర్ యాకూబ్, గంగం జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి, దేవేంద్రమ్మ, కరుణ, విజయ జిల్లా , డివిజన్, మండలాల సీనియర్ సిటీజేన్స్, పెన్ష నర్ల, వివిధ యువజన,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి

**-రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**సూర్య -కోరుట్ల**



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజేన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ డీవిజన్ కార్యాలయంలో జాతీయ వృద్ధుల దినోత్సవంను నిర్వహించారు. ఆరుగురు విశిష్ట వృద్ధులను సన్మానించారు.ఈ సందర్భంగా కోరుట్ల డివిజన్ శాఖ ముద్రించిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. సీనియర్ సిటీజేన్స్ కోసం కేంద్రం లో ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని, తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ చట్టం సవరణ బిల్లు 2019 ని పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాలని,రైల్వేలో సీనియర్ సిటీజేన్లకు గతంలో ఇచ్చిన రాయితీ పునరుద్ధరించాలని కేంద్రప్రభుత్వంను కోరారు. ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలని, అన్ని మున్సిపాలిటీల్లో, డివిజన్, మండల కేంద్రాల్లో వృద్ధుల కోసం సమీకృత డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ను కోరారు. ఈకార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు, డివిజన్ కౌన్సెలింగ్ అధికారి పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్, నాయకులు రాజయ్య, సాబితలి, లక్ష్మీకాంతం, గంగారాం, శ్రీరాములు, వెంకటేశ్వరరావు, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఎల్వోసిలు అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 39వ వార్డు వాణినగర్‌కు చెందిన ఎం శ్రీనివాస్ తుంటి ఎముక సమస్యతో బాధపడుతూ ఉండగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 2 లక్షల 65 వేల రూపాయలు విలువగల ఎల్ఓసినీ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆసిఫ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోడ్ల జగదీష్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు ధూమాల రాజ్ కుమార్,యం ఏ షకీర్,ఫిరోజ్, జమీల్,తదితరులు ఉన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ జరిగేలా కృషి చేయాలి

**సూర్య -కోరుట్ల**



రైతులందరికీ రుణమాఫీ జరిగేలా కృషి చేయాలని బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసుకుకోరుట్ల పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి కృష్ణారావుతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలిసి కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ లో రుణము తీసుకున్న రైతులకుసాంకేతిక కారణాలతో రుణమాపీ కాలేదు అని ఇట్టి విషయాన్నిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీదూష్టికి తీసుకుపోయి రుణ మాపి జరిగేవిదంగా చూడాలని కోరారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి రైతులకు మాపి వచ్చేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, దిలీప్ గౌడ్, అల్లూరి సుకుమార్ రెడ్డి, జీవన్ రెడ్డి, నేరెళ్ల శ్రీధర్, రాజరాపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మౌమితకు న్యాయం చేయాలి

**-ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్**

**సూర్య జగిత్యాల**



పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తా ఆర్జీకర్ మెడికల్ కళాశాలలో పీజీ ద్వితీయ సంవత్సరం చదివే ట్రైనీ జూనియర్ డాక్టర్ మౌమితపై జరిగిన అత్యాచారానికి నిరసనగా ఏబీవీపీ జగిత్యాలశాఖ ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల పాత బస్టాండ్ చౌరస్తా దగ్గరప్లే కార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ హత్యాచారాలను అరాచకాలను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి మహిళా అయినప్పటికీ వారం, పది రోజుల నుండి నిరసన వ్యక్తం చేస్తున్నా స్పందించకపోవడం సిగ్గుచేటు అనివారు అన్నారు. అదేవిధంగా ఆర్జీకర్ మెడికల్ కళాశాల ఆసుపత్రి ఎదుట నిరసన చేస్తున్న డాక్టర్లపై అధికార పార్టీ గూండాలు వారిపై దాడి చేసి కళాశాలను ధ్వంసం చేసి జూనియర్ డాక్టర్ మౌమీత అత్యాచారానికి సంబంధించిన పత్రాలను కనుమరుగు చేసి మౌమీత ఆత్మహత్యకు పాల్పడిందని ప్రేరేపించడాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత బెనర్జీకి ఏమాత్రం రాజ్యాంగం పట్ల చిత్తశుద్ధి ఉన్న వెంటనే వారి పదవికి రాజీనామా చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కుందారపు రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మడవేణి సునీల్, విష్ణు, విగ్నేష్, పూణీత్, విశాల్, సిద్ధు, హర్ష,మనోజ్,చందు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ అధికారికి ఘన సన్మానం

**సూర్య -కోరుట్ల**



ఉత్తమ పంచాయతీ అధికారిగా ఎంపికైన మోహన్ రావు పేట పంచాయతీ కార్యదర్శి సరితకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పంచాయతీ కార్య దర్శిని బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సరికెళ్ల మల్లారెడ్డి, పూదరి నర్సయ్య, సోంబాబు, కారుకూరి రాజేశం ప్రసాద్, బలగం రాజు, రంగు రాజేష్, రవి , సురేష్, బలుగంకుమార్ ,ఏఎన్ఎం ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ సమ్మెకు పిలుపు

**సూర్య జగిత్యాల**




మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సమస్యలపై ఎన్ని పర్యాయాలు వినతి పత్రాలు అందించినప్పటికీ పరిష్కారం చేయలెదని, అందుకోసం సెప్టెంబర్ 9వ, 10వ తేదిలలో టోకెన్ సమ్మె చేయగలమని మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నాయకులు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ దసరా పండగ లోపు సమస్యలు పరిష్కరించగలరని, అలా పరిష్కరించని పక్షంలో దసరా సెలవుల తెల్లవారి నుండి 14 అక్టోబర్ 2024 రోజు నుండి నిరవధిక సమ్మె చేయగలమని సమ్మె నోటీసును ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుతారి రాములు, హన్మంతు, వెన్న మహేష్, దేవదాస్ భూమేష్, షంషీర్ శారద గౌతమి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయితీల ఏర్పాటుకు కృషిచేసిన
## మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకు సన్మానం

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని రాజాగృహాలో మంథని మండలం తోటగోపయ్యపల్లె మరియు ముత్తారం మండలం జిల్లెల పల్లి గ్రామాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుకు కృషి చేసిన అప్పటి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌ను జిల్లెల్లపల్లి, తోటగోపయ్యపల్లె గ్రామ స్తులు, నాయకులు ఘనంగా సన్మానించారు. పుట్ట మధుకర్ కృషితోనే నూతన గ్రామ పంచాయతీలుగా జిల్లెల్లపల్లి, తోటగోపయ్య పల్లి ఏర్పాటైనట్టు వారు ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎలక్ట్రికల్ ఎస్ఈ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా ఎలక్ట్రికల్ ఎస్ఈ గా నూతనంగా నియామకమైన ఈ. సాలియా నాయక్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను బుధవారం వారి స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ రాజిరెడ్డి, డి ఈ టెక్నికల్ గంగారాం, డి ఈ ఎం ఆర్ టి రవీందర్, ఏ డి ఈ జవహర్ నాయక్ ,ఏఈలు అశోక్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పును నిరసిస్తూ ఆందోళన

**సూర్య,రాయికల్**



సుప్రీంకోర్టు ధర్మ శాసనం ఏడుగురు తో కూడిన బెంచ్ 6:1 నిష్పత్తిలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వాలకు అధికా రం కలిపిస్తూ, ఆదేశాలు జారీ చేసి ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ పై ఇచ్చిన అప్రజాస్వామిక,రాజ్యాంగ విరుద్ధమైన తీర్పును నిరసిస్తూ మూట పెల్లి గ్రామంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ర్యాలీ నిర్వహించి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి,మాల సంఘం అధ్యక్షులు అలుపట్ల లక్ష్మణ్, మూట పెల్లి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
గురువారం 22 ఆగష్టు 2024


# సైట్ ఆఫీస్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి సంస్థకు చెందిన ఇక్కడి జిడికె-2, 2ఎ, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్-5 కి సంబంధించిన సైట్ ఆఫీస్ ను బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న బలరాం కార్మికుల రక్షణ, సంక్షేమం విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం కొత్త సైట్ ఆఫీస్ ను అన్ని హంగులతో



ఆధునీకరించి దాదాపు కోటి రూపాయల పైగా ఖర్చుచేసి సైట్ ఆఫీసును నిర్మించడం జరిగిందని చెప్పారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల పిల్లల కోసం సాంకేతిక శిక్షణ కేంద్రాలను త్వరలో ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అతి త్వరలో 800 మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్ కేంద్రాన్ని సింగరేణి ద్వారా ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. రామగుండం ఏరియా-1 జిఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, సీఎంఓఐఎ అధికారి పోనోగోటి శ్రీనివాస్, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం, డైరెక్టర్ ఎన్.వి.కే..శ్రీనివాస్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి

**-ఏపిఎ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉద్యోగులు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉద్యోగులు కలిసి సుమారు 100 మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఎన్నో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టి, ఉద్యోగుల చేత లక్షలాది మొక్కలను నాటించడం, వాటిని సంరక్షించడం జరుగుతుందని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా సుమారుగా 18 వేలకు పైగా మొక్కలను స్వయంగా నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ పురస్కారం అందుకున్న సింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం మార్గదర్శకత్వంలో సింగరేణి వ్యాప్తంగా మొక్కలను నాటించి వనాలను సైతం పెంచుతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా చెట్లను పెంచడం వలన కలిగే లాభాలను తెలియజేస్తూ, అవగాహన కల్పిస్తూ పరిసర గ్రామాల ప్రజలకు మొక్కలను పంపిణీ చేయించి, నాటించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ వీలయినన్ని మొక్కలు నాటుతూ, మన బంధుమిత్రులతో కూడా మొక్కలు నాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం బి.సత్య నారాయణ, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, ఎస్ఓఎం కె.జనార్ధన్, ఎంవిటిసి మేనేజర్ మల్లన్న తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కి ఖాకీ యూనిఫాం ఏర్పాటు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కి ఖాకీ యూనిఫాం ఏర్పాటు చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘం(ఐఎన్టియుసి) రామగిరి మండల అధ్యక్షుడు ఉడుత శంకర్ సింగరేణి సంస్థ సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ కి వినతి పత్రం అందచేశారు. పలు రకాల కలర్ డ్రెస్ ల మూలంగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లపై దొంగలు దాడులు చేయడం జరుగుతుందని, వారి ఆత్మ రక్షణకై ఖాకీ యూనిఫాం ఇవ్వాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన సిఎండి బలరాం నాయక్ త్వరలోనే ఈ విషయంపై ఒక నిర్ణయానికి వస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో జరిగిన బ్లాస్టింగ్ లో కాంట్రాక్టు కార్మికుడు ఆడేం శ్రీకాంత్ కళ్ళకు గాయం కావడం జరిగిందని, శ్రీకాంత్ కి తగిన న్యాయం చేయాలని సిఎండి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు ప్రారంభం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎంపిక పోటీలు నేటి నుండి ప్రారంభించినట్లు మండల నోడల్ అధికారి సిరిమల్ల మహేష్ తెలిపారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరఫున కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని ఈ పోటీలు మూడు రోజుల పాటు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు అమ్మాయిలు, రెండవ రోజు అబ్బాయిలతో మూడోరోజు అథ్లెటిక్స్ లో అమ్మాయిలు ,అబ్బాయిలు తో ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన టీం ను జిల్లా స్థాయికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీత,వ్యాయామ ఉపాధ్యాయులు మణిమాల, కృష్ణవేణి, దుర్గాప్రసాద్, నవీన్, వినోద ఎంఐఎస్ కోఆర్డినేటర్ జే రమేష్ ,సిసిఓ ఎస్ రమేష్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## హైస్కూల్ లో కిచెన్ గార్డెన్ తో పౌష్టిక ఆహారం

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వారి శారీరక ఎదుగుదలకు, రక్త హీనత తగ్గించడానికి తోడ్పడాలని జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం పాఠశాల ప్రధానోపాధ్యాయుల ప్రోత్సాహంతో గైడ్ టీచర్ గసిగంటి దేవేందర్ కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడమైనది. విద్యార్థులను కిచెన్ గార్డెన్ టీం ఏర్పాటు చేసి వివిధ కూరగాయల విత్తనాలను సేకరించి, పాఠశాలలో వారికి తీరిక సమయంలో గైడెన్స్ ఇస్తూ మధ్యాహ్న భోజనంలో దానిలో సేంద్రియ పద్ధతిలో పండే పాలకూర, తోటకూర, కరివేపాకు, సొరకాయ, కాకర, బెండ కూరగాయలను వినియోగించడం జరుగుతోంది. దీనికి ప్రధానోపాధ్యాయులు టి.శోభన్ రావు, ఉపాధ్యాయులు సహకరించడం జరుగుతోంది.

## మాజీ సర్పంచ్ ని పరామర్శించిన మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తల్లి తీగల మల్లక్క ఇటీవల మృతి చెందగా తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య, కాంగ్రెస్ నాయకులు టి.తిరుపతి, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్ల శ్రీనివాస్, ఎల్లే రాంమూర్తి, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**- రైతుకు తప్పిన పెను ప్రమాదం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని వెన్నంపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. బుధవారం ఆ గ్రామానికి చెందిన రైతు బండి రమేష్ ఓ రైతుకు చెందిన పత్తిలో ఎడ్లతో గుంటుక కొడుతుండగా పత్తిలోని విద్యుత్ స్తంభంకు ఏర్పాటుచేసిన సపోర్టు వైరుకు ఎద్దు తగలగా విద్యుత్ ప్రసరించి అక్కడికక్కడే ఎద్దు మృతి చెందింది. గుంటుక కొడుతున్న బండి రమేష్ విద్యుత్ షాక్ ప్రమాదం నుంచి బయటపడి ప్రాణాలతో ఉన్నాడు. ఎద్దు విలువ సుమారు రూ 50 వేలు ఉంటుందని బాధితుడు రమేష్ తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి ఎద్దు మృతి చెందిన రమేష్ ను ఆదుకోవాలని ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ జెట్టి దేవన్న కోరారు.

## దశ దిన కార్యక్రమములో పాల్గొన్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య కమాన్‌పూర్**



కమాన్‌పూర్ మండలం పెంచికల్ పేట గ్రామానికి చెందిన దాడి మురళి నాన్న దాడి పోచయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి దశ దిన కార్యక్రమములో రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపినారు.



## బదిలీ పై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 జిఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆర్జీ-2 ఏరియా వర్క్ షాప్ లో సూపరింటెండింగ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న ఎ.వెంకట్రామ్ రెడ్డి శ్రీరాంపూర్ ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్జీ-2 ఏరియా వర్క్ షాప్ లో సూపరింటెండింగ్ ఇంజనీర్ గా పనిచేస్తూ ఆర్జీ-2, ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో వారు అందించిన సేవలు మరువలేనివని, విధి నిర్వహణలో నీతితో, అంకితభావంతో పని చేసి అందరి మన్ననలు పొందారని, ముందు అదే పనితీరు కనబరిచి మంచి పేరు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం బి.సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, అధికారులు ఎర్రన్న, టి.రఘురాం, పి.డి.సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి దేవాలయంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోనీ 700 సంవత్సరాల పురాతన శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో భూసాల కమల సత్యనారాయణ స్వామి మరియు వారి కుమారుడు శ్రీనివాస్ నాయుడు రమ్య సహకారంతో నవగ్రహ మండప నిర్మాణం విగ్రహాల దాత సహకారంతో శ్రీ సంతాన వేణుగోపాలస్వామి అర్చకులు కంజర్ల సాగర్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి తెలిపారు. గురువారం రోజున ఉదయం 8.00 గంటలకు నూతన నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ యొక్క కార్యక్రమానికి కలవచర్ల గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని కోరారు.

# రామారెడ్డి మండలంలో కలెక్టర్ పర్యటన

## - మండల వ్యాప్తంగా ఆకస్మికంగా తనిఖీ

**సూర్య కామారెడ్డి బ్యూరో**

రామారెడ్డి మండలంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటన చేసారు. ఈ సందర్భంగా గంగమ్మ వాగు వద్ద కల్వర్టు నిర్మాణం పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రామారెడ్డి గ్రామ శివారులోని గంగమ్మ వాగు వద్ద కల్వర్టు పనులను కలెక్టర్ పరిశీలించారు. కల్వర్టు నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈఈ రవి శంకర్, డిఈ జలిగామ శ్రీనివాస్, ఏఈ రవితేజను ఆదేశించారు. అలాగే కేజీబీవీ వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. రామారెడ్డి లోని కస్తూరిబా పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతిగృహం విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. కేజీబీవీలో చేపట్టిన మరమత్తు పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంటగది, మరుగుదొడ్లు, పరిసరాలు పరిశీలించారు. వసతి గృహం మైదానంలో పిచ్చి మొక్కలు ఉండడంతో వాటిని తక్షణమే తొలగించాలని అధికారులకు



సూచించారు. 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. గత ఏడేళ్లుగా పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధిస్తున్నారని మండల విద్యాధికారి యోసేప్ , వసతి గృహం ప్రత్యేక అధికారిని వనిత తెలిపారు. విద్యార్థినిలను భవిష్యత్తులో ఎలాంటి ఉద్యోగాలు సాధిస్తారని కలెక్టర్ అడిగారు. ఇంజనీర్లు, కలెక్టర్, ఎస్పీ, ఆర్మీ, ఉపాధ్యాయుడు, కానిస్టేబుల్ వంటి ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఉన్నామని విద్యార్థినిలు చెప్పారు. చదువులో వెనుకబడిన విద్యార్థీను లను గుర్తించి ప్రత్యేక బోధన చేపట్టాలని కలెక్టర్ ఉపాధ్యాయులను కోరారు.

అనంతరం రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఆస్పత్రిలో ఉన్న రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు, కాళ్ల నొప్పులు ఉన్నాయని రోగులు తెలిపారు. ఆస్పత్రిలో ఉన్న ఇన్వార్డ్, ప్రసవ గదులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల సమైక్య మహిళలు కలెక్టర్ కు పుష్ప గుచ్చం అందజేశారు. అనంతరం కలెక్టర్ కు రాఖీ కట్టారు. గ్రామ సమైక్య సంఘ సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రభుత్వ భవనం ఇవ్వాలని మహిళలు కోరారు. ప్రభుత్వ భవనం గ్రామంలో ఖాళీగా ఉంటే మండల స్థాయి అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, అడిషనల్ పిడి రామన్ రావు,ఎంపీడీవో తిరుపతిరెడ్డి, తాసిల్దార్ సువర్ణ, ఏపీవో ధర్మారెడ్డి, కార్యదర్శులు క్రాంతి, సత్యవతి పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే రుణమాఫీపై ధర్నాలు

## - దేశ చరిత్రలోనే కొత్త రికార్డు తెలంగాణ రైతుల రుణ మాఫీ - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

ఎమ్మెల్యే పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తున్నానని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలోని 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యాలయాలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా నిలవాలని అన్నారు. పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలన్నారు. 10 సంవత్సరాల ప్రజా వ్యతిరేక నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి ప్రజాపాలన కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే వస్తుంది అని ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇచ్చారన్నారు. అన్ని గ్రామాల్లో ప్రజా సమస్యలపై అర్జీలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతున్నాం.. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు పోతున్నాం అన్నారు. ఇప్పటికే గృహజ్యోతి కింద 200 వరకు ఉచిత కరెంట్ అందిస్తున్నాం, రైతులకు ఉచిత విద్యుత్ ,



ఆనాడు రైతులకు కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ కల్పించిందని గుర్తు చేశారు. గతంలో రెండు లక్షల రాజు ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ అని నేడు దాని 10 లక్షలకు పెంచామన్నారు. దేశ చరిత్రలోనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రైతులందరికీ ఏక కాలంలో రుణమాఫీ చేశామన్నారు. రెండు లక్షల రుణమాఫీకి చేసి రైతులందరికీ మళ్ళీ పాస్ పుస్తకాలు విడుదల అయ్యేలా చేశామన్నారు. జూలై 15 న రుణమాఫీ జీవో తీసుకువచ్చి కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22.37 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారని అన్నారు. ఇల్లు లేని పేదవారికి ఇల్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నమ్మన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం తొలగిస్తానంటే సగటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఊరుకోడని అన్నానన్నారు. మరోసారి అంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీస్తారని హెచ్చరించనని అన్నారు. మేము ప్రజలం మధ్యలో నుండి వచ్చాము, మీలాగా ఓ తండ్రి చాటి బిడ్డను, మామ చాటు బిడ్డగానూ రాలేదన్నారు.. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలపై పోరాటం చేసి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారని గుర్తు చేశారు. భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన ఆ మహనీయుడి ప్రతిమను భావితరాలకు స్ఫూర్తిగా ఉండేలా వారు చేసిన సేవలు కొనియాడుతూ రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ముందు పెడితే ఏం తప్పని అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి మీరు తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేదు అన్నారు. మహనీయుల విగ్రహాలు వారి నుంచి స్ఫూర్తి పొందడానికి పెట్టుకుంటామని,తెలంగాణ తల్లిని గౌరవించుకొని సగర్వంగా సచివాలయం లోపల పెడుతున్నామన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉంటాయని అన్నారు... ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా ముందుకు పోతామన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ ను నియమించాలి

## - 24 గంటలు వైద్యసేవలు అందించాలి - భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినతి

**సూర్య వేములవాడ**

గత కొంత కాలంగా గైనకాలజీ డాక్టర్ లేకపోవడం వల్ల పేద మధ్యతరగతి గర్భిణీ స్త్రీల ప్రసవాలు చేయకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్న విషయం పట్ల వేములవాడ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక దవాఖాన సూరెండెంట్ కు పూర్తి స్థాయి గైనకాలజిస్టు డాక్టర్ ను నియమించి ఇరవైనాలుగు గంట లూ వద్యసేవాలు అందించాలని బుధవారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గతంలో కాయ కల్ప లాంటి కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలతో అవార్డులందుకున్న దవాఖాన నేడు నిద్రావస్థలో ఉంది గత



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మాణం చేసిన వేములవాడ వందపడకల ఆసుపత్రిలో కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ సురక్ష పేరుతో గతంలో దాదాపుగా 60 లక్షల రూపాయల అక్వేప్మెంట్స్ అందించడం జరిగింద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేముల వాడ వంధపడకల ఏరియా ఆసుపత్రిలో పూర్తి స్థాయి గైనకాలజిస్టు డాక్టర్ నీ, వైద్య సిబ్బందిని నియమించి ఇరవై నాలుగు గంటలు స్కానింగా, ఎక్స్ రే తో కూడిన మెరుగైన వైద్య సేవలు అందించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, పినింటి హనుమండ్లు, వివేక్ రెడ్డి,నేరేళ్ళ సాయి,మైలారం శ్రీనివాస్, నాగుల మోక్షిత్, మేరుగు లక్ష్మన్,నామాల శేఖర్,బిళ్ళ కృష్ణ, సగ్గు రాహుల్, రేగుల శ్రీకాంత్, కొరెపు వెంకటేష్,నేరేళ్ళ కిరణ్,పండుగ హరీష్,ఖమ్మం పృథ్వి రాజ్,అన్నం నర్సయ్య, బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా భారత్ బంద్ విజయవంతం

**సూర్య,కోనరావుపేట**



సుప్రీంకోర్టు తీర్పుకు నిరసనగా దేశవ్యాప్తంగా భారత్ బంద్ కు మద్దతుగా కోనరావుపేట మండల వ్యాప్తంగా బంద్ విజయవంతమైందని మాల మహానాడు మండల అధ్యక్షుడు మందాల శ్రీనివాస్ అన్నారు. ఎస్సీ వర్గీకరణలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా దేశవ్యాప్త బందుకు మద్దతుగా బీఎస్పీ పార్టీ, మాల మహానాడు,దళిత సంఘాల ఆధ్వర్యంలో విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనాభా లెక్కలు తేల్చిన తరువాతనే కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయాలన్నారు. దళితుల ఐక్యతను దెబ్బ కొట్టడానికి ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. దళితుల సంక్షేమం,అభివృద్ధిని మరిచిన ప్రభుత్వాలకి ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు లేదన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో బందును విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంగూరి సుధాకర్,ఎర్రవెల్లి విజయ్ కుమార్, బిఎస్పీ పార్టీ నాయకులు దొబ్బల నరేష్, మాల మహానాడు యూత్ అధ్యక్షుడు మాసం జనార్ధన్ , నాయకులు నక్క పర్శరాములు,మాదాసు భూమయ్య,నీర టి అనిల్,మెట్టు రమేష్, సదానందం,సురేష్,సందీప్,ప్రణీత్,సాగర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు శేఖర్ సతీమణి గాయత్రి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. వీరి వెంట డాక్టర్ గురువారెడ్డి, మాజీ సర్పంచ్ గంగారెడ్డి,రవి,వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# కేసుల చేదనలో ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక అవసరం

## -ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

## -సమీక్ష సమావేశం లో పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**

నేర చేదనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ప్రత్యేక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులతో కమిషనరేట్ హెడ్ క్వార్టర్ లో నేర సమీక్ష సమావేశంజరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరస్థులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని, పోక్సో కేసు లతో పాటు ఎన్డీపీఎస్ చట్టం కింద నమోదు చేసిన కేసులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల పురోగతి పై అడిగి తెలుసుకుని, అట్టి కేసులకు సంబంధించిన విచారణ వెంటనే పూర్తి చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేయాలన్నారు. నిందితులకు శిక్ష పడేవిధంగా విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచిస్తూ, శాస్త్రీయ పరిశోధనల ద్వారా కేసులను సమగ్రంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని, విచారణలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, సిసి అర్బీ ఇన్స్పెక్టర్ బి.స్వామి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, పెద్దపెల్లి సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణం

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు సవాలు చేస్తూ సిరిసిల్ల మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బందుకు పిలుపునివ్వగా బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో బందు సంపూర్ణమైంది. వర్గీకరణపై సుప్రీం తీర్పు రాజ్యాంగ హక్కులకు వ్యతిరేకంగా ఉందని మాలల ఐక్యవేదిక నాయకుల ఆందోళన వ్యక్తం చేస్తూ ఉదయం సిరిసిల్ల బస్ డిపో ఎదుట బస్సులు బయటకు రాకుండా నిరసన వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుప్రీం కోర్ట్ తీర్పు ఎస్సీ హక్కులను కాలరాసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న నాయకులను సిరిసిల్ల పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు.అనంతరం బస్సులు యధావిధిగా నడిచాయి.






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com




## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయండి

**- రుణమాఫీ కాని రైతులందరూ ధర్నాలో పాల్గొనండి - న్యాప్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు**

**సూర్య గంభీరావుపేట**

అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జరిగే రైతులధర్నాలో రుణమాఫీ కానీ రైతులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం విలేకరుల సమావేశంలో కొండూరి మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు అర్హులైన అన్నదాతల రుణాలు మాఫీ చేసేందుకు కాంగ్రెస్స్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కార్యాచరణ సిద్ధం చేసుకోవా జల న్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో మాజీ మంత్రు లు కేటీఆర్, హరీష్‌రా వులు కాంగ్రెస్ ప్రభు త్వాన్ని ప్రశ్నించ డంతో ఆగస్టు 15 నాటికి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ



లో భాగంగా పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయలేదని మంత్రులు ప్రకటించార న్నారు. మూడు విడతలగా చేసే రుణమా ఫీలో సగానికి పైగా రైతులు తమ రుణాలు మాఫీ కాలేదని బ్యాంకులు, సహకార సంఘాకు, రైతు వేదికల చుట్టూ తిరుగుతున్నారని కొండూరు అన్నారు. రైతుఓటు ద్వారానే ప్రభుత్వాలు ఏర్ప డతాయని అర్హులైన రైతులను మాఫీ చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ వారి పక్షాన పోరాటం చేస్తుందని వారు అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాఫీ చేసినట్లుగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా షరతులు విధిస్తూ రైతుల రుణాలు మాఫీ చేయకపోవడంతో వారు ఆందోళన చెందుతు న్నారు. పంట రుణాలు మాఫీ కానీ రైతులు గురువారం బిఆర్ఎస్ తలపెట్టిన ధర్నా కార్య క్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కొండూరి పిలుపునిచ్చారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముందు ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా

**సూర్య తంగళ్లపల్లి**



బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రాఖీ పండుగ రోజున విద్యార్థినిలను తల్లిదండ్రులకు,అన్నదమ్ములకు కలవడానికి పర్మిషన్ ఇవ్వకుండా ఇబ్బందుల గురిచేసిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని,అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అక్కెం నాగరాజు మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా విద్యార్థుల అన్నదమ్ములకు రాఖీ కట్టడానికి పర్మిషన్ ఇవ్వలేదని, పిల్లల తల్లిదండ్రులు ఎంత బతిమిలాడినా పిల్లలను పంపించకుండా మెయిన్ గేటుకు తాళం వేసి ఇబ్బందులకు గురి చేశారని,దీంతో చేసేది ఏమీ లేక విద్యార్థులు కిటికీల నుంచి తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టడం జరిగిందని,కావాలని ప్రిన్సిపల్ హిందూ విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణలో ఎక్కడా లేని విధంగా ఒక నిబంధన పెట్టడం విద్యార్థులు రాఖీ పండుగను చేసుకోకుండా అడ్డుకున్నారని దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి సస్పెండ్ చేయాలని కోరారు.లేకపోతే జిల్లా వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని,అలాగే రాబోయే పండుగలకు కూడా ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం ఇచ్చిన సెలవుల ప్రకారం విద్యార్థినుల నుండి పంపించాలని డిమాండ్ చేసారు. పోలీసులు గురుకుల పాఠశాల వద్దకు వచ్చి ధర్నా చేస్తున్న నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ కార్యక్రమంలో విభాగ్ లాఘోరం కన్వీనర్ సామనపల్లి ప్రశాంత్, రాజు,శ్రీనివాస్,ధనుష్,పవన్,విష్ణు, రవీందర్,శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరం

**సూర్య కోనరావుపేట**



తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అధిక సంఖ్యలో వృద్ధులు వైద్య సేవలు పొందారు. వృద్ధులకు దీర్ఘకాలిక రోగాలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...వృద్ధ్యాపంలో వచ్చే మధుమేహం, కీళ్ళ నొప్పులు,వంటి దీర్ఘకాలిక రోగాలకు పరీక్షలు చేసి మందులు అందజేసామని అన్నారు.ఆయుర్వేద మందులతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, అన్ని రకాల వ్యాధులకు మందులు అందచేశామన్నారు. ప్రాచీన కాలం నాటి భారతీయ వైద్యం ఆయుర్వేద వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం వృద్ధుల ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరానికి చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ కళ్యాణి, జిల్లా ప్రోగ్రాం అధికారి తిరుపతి, ఫార్మసిస్ట్ ప్రవీణ్,ఏ ఎన్ ఎం,ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన మున్సిపల్ కౌన్సిలర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 34వ వార్డు కౌన్సిలర్ గార్ల కీర్తన సందీప్ బుధవారం పంపిణీ చేశారు. స్థానిక శాసనసభ్యులు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహకా రంతో 34వ వార్డుకు చెందిన ఓరుగంటి రాజమణికి 16500, ఓర్సు రోహిత్ చందర్ కు 19500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. బుధవారం వార్డు కౌన్సిలర్ కీర్తన సందీప్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు దార్ల సందీప్ మాట్లాడుతూ లబ్ధిదా రులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరికి సహకరించిన స్థానిక శాసన సభ్యులు కేటీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి జిల్లా కలెక్టర్

**సూర్య ముస్తాబాద్**



జిల్లా కలెక్టర్ బుధవారం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.రక్త పరీక్షలు చేసే ల్యాబ్, వ్యాక్సినేషన్ రూమ్,పార్మసి,ఓపీ చెక్ చేసే గదిని ఓపీ రిజిస్టర్ ను పరిశీలించి ఎంత మంది రోగులు ప్రతిరోజు హాస్పిటల్‌కు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో సిజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని,వైద్య సిబ్బంది నిత్యం అప్రమ త్తంగా ఉండాలని సూచించారు.రక్త ,మూత్ర పరీక్షలు ఇక్కడే చేయా లని,కావాల్సిన కిట్లు పరికరాలు అందజేస్తామని తెలిపారు. కుక్క, కోతులు కరచిన వారి వివరాలు ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశించారు. గూడెంలోని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనికి చేసి సీజనల్ వ్యాధుల వ్యాప్తి గురించి తెలుసుకున్నారు.అంగన్‌వాడి కేంద్రములో పిల్లలకు అందించే ఆహార పదార్థాల ను పరిశీలించారు.ఈ కార్యక్ర మములో డీపీఆరోవో, పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు గీతాంజలి,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో అన్ని వైద్య సేవలు

**-హెల్త్ సబ్ సెంటర్ భవనానికి భూమి పూజ చేసిన.. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**



ప్రజలందరికీ అందుబాటులో అన్ని వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో రూ.20 లక్షలతో హెల్త్‌సబ్ సెంటర్ భవన నిర్మాణానికి చొప్పదండి ఎమ్మెల్యే బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లా్డారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే నూతనంగా ఆసుపత్రులకు భవనాలు నిర్మిస్తుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్ రావు, డీఎంహెచ్ఓ వసంతరావు, తహసిల్దార్ పుష్పలత, ఎంపీడీవో జయశీల, పంచాయతీరాజ్ అధికారులు, మాజీ ఎంపీపీ వేణుగోపాల్, సెస్ డైరెక్టర్ సుధాకర్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బంద్ ప్రశాంతం

**-మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య గంభీరావుపేట**



వర్గీకరణపై సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా మాల మహానాడు అనుబంధ సంఘాలు చేపట్టిన భారత్ బంద్ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. గంభీరావుపేట మండల కేంద్రంలో మాలమహానాడు నాయ కులు ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ స్థూపం వద్ద ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గంభీరావు పేట మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు వ్యాపార వాణిజ్య దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున: సమీక్షిం చాలని పరోక్షంగా అట్టి తీర్పు రావడానికి కృషి చేసిన నరేంద్ర మోడీ పాలనను ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ రద్దు అయ్యేంతవరకు నిరసనలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదండి స్వామి మల్యాల రాజవీర్ నల్ల రాజ్ కుమార్ బండ రమేష్ ఏడబోయిన రాజు మండల అధ్యక్షులు లక్కం బాబు భార ధనరాజ్ జేల్లా బూదయ్య దోసల ఉపేంద్ర ఎగదండి రవి బండ విష్ణు దోసల వికాస్ బాబు భోగన్న గారి రాజనర్స్ దోసల శంకర్ తోడేటి సుదర్శన్ నాగరాజు బాలయ్య చెరుపల్లి సతీష్ ప్రభాకర్ బండ రాజు జీడి రమేష్ దోసల రామచంద్రం దాసరి చంద్రం ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

## అనాధ శవానికి అంతిమ సంస్కారాలు

**- మానవత్వం చాటుకున్న గ్రామస్థులు, పోలీసులు**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల మానేరు క్యాంపులో ఓ అనాధ మహిళా శవానికి అంతిమ సంస్కారాలు చేసిన విషాద ఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నర్మాల మానేరు క్యాంపు బస్టాండులో దాదాపు రెండు సంవత్సరాలుగా మతిస్థిమితం సరిగా లేక ఓ అనాధ మహిళ జీవనం కొనసాగించేది. సోమవారం ఉదయం పూట చెద్దర్లు కప్పుకొని ఉండటంతో ఆ అనాధ మహిళ నిద్రిస్తుందని గ్రామస్తులు భావించారు. మరుసటి రోజు మంగళవారం సాయంత్రం అక్కడ వాసన వస్తుండడంతో గ్రామస్తులకు అనుమానం వచ్చి అక్కడ పరిశీలించారు. ఆ అనాధ మహిళ మృతి చెంది ఉండడంతో నర్మాల మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజుకు స్థానికులు సమాచారం ఇచ్చారు. శవం కుళ్ళిపోయి వాసన వస్తుండడంతో సోమవారమే అనారోగ్యంతో అనాధ మహిళ మృతి చెందినట్లు మాజీ సర్పంచ్ రాజు భావించి పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక ఎస్సై రామ్మోహన్ మాజీ సర్పంచ్ ఏడపోయిన రాజు కొందరు నాయకులు గ్రామస్తుల సహకారంతో అనాధ మహిళ శవానికి అంతిమ సంస్కారాలు చేసి మానవత్వాన్ని చాటారు. అంతిమ సంస్కారాల్లో ఎస్సై రామ్మోహన్ మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు మాజీ వార్డు సభ్యుడు ఆర్ లచ్చయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరగంటి నరసి ంహులు గ్రామస్తులు ఓల్లెపు రాజు ఒల్లెపు అనిల్ ఓల్లేపు సుజు తదితరులు ఉన్నారు.

## బూత్ స్థాయి అధికారులకు అవగాహన సదస్సు

**సూర్య ముస్తాబాద్**

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సురేష్ ఆధ్వర్యములో బూత్ స్థాయి అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా శిక్షణ అధికారులు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం 2025 వరకు 18 సంవత్సరాలుపై బడిన వారు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలి. చనిపోయిన వారి ఓటరు జాబితా ను తొలగించి, మార్పులు చేర్పులు చేయాలనీ,శిక్షణ అధికారులు, బూత్ స్థాయి అధికారులకు వివరించారు.



# సింగరేణి ఆధ్వర్యంలో మెగా ప్లాంటేషన్

**-అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే రాజ్ రాజ్ ఠాగూర్, సిఅండ్ఎండి ఎన్. బలరాం, పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**
సింగరేణి వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటే మెగా ప్లాంటేషన్ కార్యక్రమం లో భాగంగా బుధవారం స్థానిక మేడిపల్లి ఉపరితల గని ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం, పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్, సింగరేణి డైరెక్టర్ ఎన్.వి.కె.శ్రీనివాస్, డి.ఎఫ్.ఓ శివయ్య తదితరులు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నిత్యం అధిక ఉష్ణోగ్రతతలు నమోదు కావడం జరుగుతుందని, ఓబీ(మట్టి) కుప్పలపై, ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యతను సింగరేణి యాజమాన్యం తీసుకోవాలని సూచించారు. సింగరేణి సీఅండ్ఎండి బలరాం మాట్లడుతూ అధిక ఉష్ణోగ్రతలను తగ్గించాలనే లక్ష్యంతో




అనుకూలంగా ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటడం జరుగుతుందని, రామగుండం ఏరియా-1 లో 1990 నుండి 2023 వరకు 1563 హెక్టార్లలలో 25 లక్షల మొక్కలు నాటడం జరిగిందని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి 119 హెక్టార్లలలో 2,51,655 చెట్లను నాటడం జరుగుతుందని, మేడిపల్లి ఓసిపి లో 603 హెక్టార్లలలో 13 లక్షల చెట్లను నాటడం జరిగిందని ఇందులో 225 మర్రి, రావి, మామిడి, ఎర్ర చందనం వృక్షాలను ట్రాన్స్‌లోకేషన్, మార్పిడి విధానం ద్వారా నర్సరీలో, పరిసర గ్రామాలైన సుందిళ్ల జనగామ ప్రాంతాల్లో నాటడం జరిగిందని చెప్పారు. రూ.1.59 కోట్ల సి.యస్.ఆర్. నిధులు వెచ్చించి రాజీవ్ రహదారి వెంబడి 24 కిలో మీటర్ల మేర మొక్కలు నాటి వాటిని పరిరక్షించడం జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణ కొరకు 1620 హెక్టార్లలో 25.24 లక్షల మొక్కలు పెంచడం జరిగిందని సీఅండ్ఎండి వివరించారు. ఆర్.పి, ఎన్.సి.ఆర్.ఏ.పి పనుల్లో భాగంగా రూ.277 లక్షల నిధులు వెచ్చించి సుందిళ్ల, జనగామ, ముస్త్యాల గ్రామాలకు ఖర్చు చేయడం జరిగిందని, ఇంకా రూ.372 లక్షలు నిధులు లింగాపూర్, మేడపల్లి, మల్కాపూర్, రామగుండం ఓల్డ్ విలేజ్, పాములపేట గ్రామాలకు ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే పరిసర గ్రామాలకు 397 సోలార్ లైట్లు పెట్టడం జరిగిందని, %శ్రీ% త్రాగునీటి కొరకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి ఆర్జీ-1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ , ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, ఏరియా సేఫ్టి అధికారి భైద్య, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొని సామూహికంగా మొక్కలు నాటారు.



## డ్రైనేజి వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల**
మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల మున్సిపాలిటి లో డ్రైనేజి వ్యవస్థను, ముంపు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైనేజి వ్యవస్థను శుభ్రంగా ఉంచుటకు ఎప్పటికపుడు శానిటేషన్ చేయించాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు ఉండకుండా, ఇండ్లలోకి నీరు వెళ్ళకుండా నీటిని దారి మళ్లించి పెద్ద డ్రైనేజిని నిర్మించడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వారి వెంట జగిత్యాల్ ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వివిధ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
కరీంనగర్ నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్‌పాయ్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి పూల మొక్క అందజేశారు.

# మంథనిలో 5 పడకల డయాలసిస్ కేంద్రం ప్రారంభం

**- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**సూర్య మంథని**
బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో అమర్చిన పరికరాలు, రోగులకు అందించే సేవలు తదితర వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మంథని ప్రాంతంలో డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేసి ఏర్పాటుచేసిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం, సీఎంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇక్కడ పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా వైద్యులు సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని మంత్రి ఆదేశించారు. డయాలసిస్ కోసం ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా మంథనిలోనే అందుబాటులోకి రావడం చాలా సంతోషకరమని, అదేవిధంగా మహాదేవపూర్ ఆసుపత్రిలో కూడా ఐదు పడకల డయాలసిస్ కేంద్రం రోగులకు సేవలు అందిస్తుందని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో సింగిల్ యూసెజ్ ఫిల్టర్ ద్వారా రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నామని అన్నారు. డయాలసిస్ సేవలు అందుకుంటున్న రోగుల సంఖ్య ఆధారంగా అవసరమైన పరికరాల స్టాక్ ముందస్తుగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. అదేవిధంగా గుంజపడుగు గ్రామంలో వైరల్ జ్వరాల కేసులు అధికంగా ఉన్నాయని మంత్రి తెలుసుకున్నారు. గుంజపడుగు గ్రామంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఇంటింటికి సర్వే చేపట్టి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని మంత్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని



ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ, మంథని ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు కావడ ం చాలా సంతోషక రమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో తన వంతు సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్, మున్సిపల్ కౌన్సిల ర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లింగన్నపేట లో వెలగని హైమాక్స్ లైట్..



**- చిమ్మ చీకట్లో కాలనీవాసులు.**

**- నెల రోజులుగా పట్టించుకోని అధికారులు**

**సూర్య గంభీరావుపేట**
గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ చౌరస్తాలో గత నెల రోజుల నుండి హైమాక్స్ లైట్ వెలగడం లేదు. కాలనీవాసులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన గాని అధికారులలో చలనం లేదు. ప్రధాన రహదారి కావడంతో రాత్రిపూట ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. చీకటితో ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం కావడంతో విద్యుత్ స్తంభానికి కరెంట్ షాక్ వస్తుందని ప్రాణ నష్టం జరగక ముందే విద్యుత్ స్తంభానికి మరమ్మతులు చేసి సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన హైమాక్స్ లైట్ వెలిగేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# దేవుని కృప ఉంటే అన్నీ ఉన్నట్లే

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య -కోరుట్ల**
కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మీదేవి విక్షైన ఆంజనేయ నూతన ఉప ఆలయాల ద్వాం పాలక రాజగోపుర శిఖర విమాన వెంకటేశ్వర విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ లు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వామి వారి శేష వస్త్రాలు కప్పి ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ దేవుని కృప ఉంటే అన్ని పనులు విజయవంతం అవుతాయని తెలిపారు .స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తాను వేములవాడ దేవస్థానం కమిటీ చైర్మన్గా ఈ ఆలయ అభివృద్ధి కోసం నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మె ల్యే ఆది శ్రీనివాస్ తో పాటు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆలయ ఈవో ఎం విక్రమ్ ,మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావ ణ్య అనిల్, కోరుట్ల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్ట ర్ వై అనుప్ రావు ,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ,మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత ,యువజన కాంగ్రెస్



నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహి పాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యానా రాయణ ,వెంకటేశ్వర దేవా లయ మాజీ అధ్యక్షులు పుప్పాల ప్రభాకర్ ,జక్కుల ప్రసాద్ ,కౌన్సిలర్లు ఎంబేరి నాగ భూషణం, తిరుమల వసంత గంగాధర్ ,శీలం జయలక్ష్మి వేణుగోపాల్, పుప్పాల ఉమాదేవి ప్రభాకర్, కోఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కల్యాణి ,నాయకులు అన్నం అనిల్, శీలం వేణుగోపాల్ ,కొత్త సురేష్ ,ఇందూరి సత్యం, మ్యాకల నర్సయ్య, వోలేపు రాజేష్ ,గడేల విజయ్, గడేల అశోక్ ,దండిక కిషోర్ ,శ్రీకాంత్, తెడ్డు విజయ్ ,ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచారి, శ్రీనివాసాచారి, వేద బ్రాహ్మణ భాగవతములు చక్రపాణి మధుసూదనాచార్య, చక్రపాణి నర్సింహా మూర్తి, పలువురు అర్చకులు ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తులు

**సూర్య, ఇల్లందకుంట**
అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని హుజురాబాద్ కు చెందిన న్యాయమూర్తులు




అలేఖ్య, పద్మ సాయి, జి స్వాతి లు సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా ఇల్లందకుంట శ్రీ రామ సాయి వృద్ధాశ్రమాన్ని సందర్శించే క్రమంలో బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పూజారి వంశీదరాచార్యులు న్యాయమూర్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, జూనియర్ అసిస్టెంట్ కావటి మోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచం పట్టిన జూలపల్లి

## - కీళ్ల నొప్పులు,వాపు,దురద లక్షణాలతో విష జ్వరాలు ఆందోళనలో ప్రజలు

## - ప్రతి ఇంట్లో జ్వర పీడితులు- పట్టించుకోని అధికారులు

## - ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలి



**సూర్య, జూలపల్లి**

వాతావరణ మార్పుల మూలంగా, వరుసగా వర్షాలు పడుతుండడంతో గ్రామాల్లో పరిశుభ్రత లోపించి సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ప్రభుత్వం ఒకవైపు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం పేరుతో కార్యక్రమాలు చేపడుతున్న వ్యాధులు ప్రబలడం మాత్రం ఆగడం లేదు. మండల కేంద్రంలో సీజనల్ వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు విష జ్వరాలతో ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రజల అవసరాన్ని, అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని నగరాల్లోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు డెంగ్యూ జ్వరం పేరిట భయపెడుతూ టెస్టుల పేరిట డబ్బులు గుంజుతున్నారు. ప్రతి ఇంట్లో టైఫాయిడ్, మలేరియా, చికెన్ గున్యా లాంటి లక్షణాలతో బాధపడుతున్న వ్యక్తులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు.
పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతుండగా ఉన్నత స్థాయి వర్గాల వారు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జూలపల్లి ప్రజలు.
డెంగ్యూ కేసులు నమోదు కాలేదని ప్రభుత్వ వర్గాలు చెప్తుం డగా, ప్రైవేటు ఆసుపత్రిలో మాత్రం చాలామంది డెంగ్యూ చికిత్సలు తీసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సీజనల్ వ్యాధులు అధికంగా ఉన్న చోట సిబ్బందిని అధికంగా నియమించడం, ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం చేయాలని ' ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కూడా విష జ్వరాల బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స పొందుతూ జేబులు గుల్ల చేసుకుంటున్నారని సమాచారం.

### విజృంభిస్తున్న జ్వరాలు

మండల కేంద్రంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఇంట్లో ఒక్కరికి వస్తే మరొకరికి సోకుతున్నాయి. జ్వరం, దగ్గు, జలుబు, కీళ్ల నొప్పులు, దురద, వాపు సమస్యలు జనాన్ని పీడిస్తున్నాయి. అప్పటివరకు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి జ్వరంతో మంచం ఎక్కుతున్నాడు.దోమ కాటువల్లే రోగాలు, సీజనల్ వ్యాధులు వస్తున్నాయని డాక్టర్లు చెబుతున్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉంటే డెంగీ దోమలు వృద్ధి చెందుతాయని, అపరిశుభ్ర వాతవరణంతోనే రోగాలు వస్తున్నాయని అంటున్నారు.

### 'ప్రైవేట్'లో దోపిడీ

కొందరు జ్వర బాధితులు ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లకుండా జిల్లా కేంద్రంతో పాటు కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో డెంగీ చికిత్సకు ఒక్కో రోగి నుంచి చికిత్స పేరుతో రూ.50 వేలు మొదలుకొని లక్షల్లో దోపిడీ చేస్తున్నారు. ప్లేట్‌లెట్లు తగ్గాయని,వాటిని ఎక్కించాలని రోగుల జేబును గుల్ల చేస్తున్నారు. సాధారణ జ్వరంతో వెళ్లినా ఐసీయూలో ఉంచి చికిత్స చేసి వేలల్లో బిల్లులు వసూలు చేస్తున్నారు.

### డెంగీ లక్షణాలు

ఎడిస్ ఈజిప్ట్ దోమ కుట్టడం వల్ల డెంగీ ప్రబలుతుంది. ఈ దోమలు పగటి పూటే కుడతాయి. ఈ దోమలు ఎక్కువగా మంచినీటిలో వృద్ధి చెందుతుంటాయి. ఈ దోమకాటుతో వ్యాధి సోకితే కళ్లలో నొప్పి, శరీరంపై దద్దుర్లు రావడం, వాంతులు, విరేచనాలు, చిగుళ్లు, ముక్కు నుంచి రక్తస్రావం అవుతుంటుంది. తెల్ల రక్తకణాల సంఖ్య బాగా తగ్గుతుంది. తీవ్ర జ్వరం వస్తుంది. అకస్మాత్తుగా ఎముకలు, కండరాలు, కీళ్ల నొప్పులు వస్తాయి. జ్వరం తగ్గినట్లే అనిపించి వారం, పది రోజుల్లో మళ్లీ వస్తుంటుంది. తెల్ల రక్తకణాల సంఖ్య 30వేల దిగువకు పడిపోతే ప్రాణానికే ముప్పు.డెంగీ లక్షణాలు కన్పించిన వెంటనే చికిత్స తీసుకోవాలి. సాధారణంగా ఎడిస్ ఈజిప్ట్ దోమ కుట్టిన తర్వాత ఐదు నుంచి ఏడు రోజుల్లో డెంగీ లక్షణాలు కనపడతాయి. డెంగీ సాధారణ జ్వరంలా రావచ్చు. తీవ్ర రక్తస్రావం అయి ప్రాణాంతకం కావచ్చు. మెదడు వంటి ఇతర అవయవాలపై ప్రభావం చూపి మరణానికి కూడా దారితీసే ప్రమాదం ఉంది. జ్వరం బాగా వచ్చిన వారు వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. రెండు రోజుల కన్నా ఎక్కువ సమయం జ్వరం ఉంటే వెంటనే టెస్ట్‌లు చేయించుకోవాలి. డెంగీ పాజిటివ్ వస్తే రోగిని వైద్యులు ఆస్పత్రిలో చేర్చుకుని చికిత్స చేస్తారు. చికిత్స సమయంలో రోగులు జాగ్రత్తలన్నీ పాటిస్తూ మందులు సమయానికి తీసుకోవాలి.

### నివారణ ఇలా..

దోమలు వృద్ధి చెందకుండా పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. నీటిపై దోమల మందు చల్లించడం, ఫాగింగ్ చేయించాలి. నీటి కంటైనర్లకు, ఆహారపదార్థాలకు ఎల్లప్పుడూ మూతలు పెట్టాలి. దోమ తెరలు వాడటం ఉపయోగకరంగా ఉంటుంది. పూర్తిగా కప్పి ఉంచే బట్టలు ధరించటం, ఓడోమాస్ వంటి క్రీములు పూసుకోవడం చేయాలి.

### నియమాలు పాటించాల్సిందే ...

పరీక్షల్లో డెంగీ ఉందని తేలితే నిర్లక్ష్యం చేయొద్దు. వెంటనే చికిత్స తీసుకోవాలి. రోగి శరీరాన్ని చల్లని గుడ్డతో తుడుస్తుండాలి. రోగిని చల్లని ప్రదేశంలో పడుకోబెట్టాలి. డెంగీ వస్తే ప్లేట్లెట్ల సంఖ్య బాగా తగ్గిపోతుంది. వైద్యులు ప్లేట్లెట్లను పెంచేందుకు మందులు ఇస్తారు. వాటితోపాటు బొప్పాయి ఆకుల రసాన్ని స్వల్ప మోతాదులో తాగుతుండాలి. ఇలా చేస్తే ప్లేట్లెట్ల సంఖ్యను పెంచుకోవచ్చు. డెంగీ వచ్చిన వారు రోగ నిరోధక శక్తిని పెంచే పండ్లు,ఇతర ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటే త్వరగా నయం అవుతుంది. పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, ద్రాక్ష, కివీ, దానిమ్మ, నారింజ పండ్లను తీసుకుంటే డెంగీ నుంచి త్వరగా కోలుకోవచ్చు. రెండు, మూడు రకాల కూరగాయలను గ్రైండ్ చేసి వాటి రసం తీసుకుంటే శరీరానికి సహజ పోషకాలు లభిస్తాయి. డీహైడ్రేషన్ రాకుండా కొబ్బరి నీరు తాగాలి. డెంగీ నుంచి కోలుకునేందుకు హెర్బల్ టీ ఎంతో ఉపకరిస్తుంది. వేప ఆకులు డెంగీ వైరస్ వ్యాప్తిని అరికడతాయి. రోగికి వేప ఆకులతో స్నానం చేయడం మంచిది. నూనె పదార్థాలు, వేపుళ్లు, కేఫిన్, కార్బొనేటెడ్ పానీయాలు, కారం వస్తువులు తీసుకోవద్దు. కొవ్వు పదార్థాలుండే ఆహారాన్ని డెంగీ తగ్గేంత వరకు తినకపోవడం మంచిది.

### రోగాలు రాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**- ప్రమోద్ కుమార్. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి.**

వర్షాలు కురుస్తున్నందున వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయి. రోగాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ముందస్తు జాగ్రత్తలతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం. జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి.పరిశుభ్రమైన వేడి ఆహారాన్నే భుజించాలి.

# విద్యార్థులు తమ సంకల్పాన్ని నెరవేర్చుకోవాలి

## - మాజీ ఎంపి కెప్టెన్ లక్ష్మీ కాంతారావు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

భవిష్యత్తు నిర్ణయించే ఇంజనీరింగ్ విద్యలో చేరిన ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలను తన సంకల్పాన్ని నెరవేర్చుకుని బాగుపడాలని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కళాశాల చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మీ కాంతారావు అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో చేరిన విద్యార్థులు తమ ఆశయాన్ని పూర్తి చేసుకోవాలని అన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ లాగా కాకుండా ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థికి ఎక్కువ స్వేచ్ఛ ఉంటుందన్నారు. సమాజానికి విద్యార్థికి ఒక సంబంధం ఏర్పడుతుందని, సమాజంలో ఉన్న సమస్యలను విద్యార్థులు సాంకేతిక పరంగా పరిష్కరించేందుకు గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను క్రమ శిక్షణలో పెట్టేందుకు నిరంతరము పరిశీ లిస్తూ ఉండాలని, కళాశాలలో విద్యార్థుల యొక్క పురోగతి ఏ విధంగా ఉందని తెలుసుకొనుటకు అధ్యాపకులను సంప్రదించాలని, ముఖ్యంగా ప్రతి పదిమంది విద్యార్థులకు ఒక కౌన్సిలర్



అధ్యాపకుడు ఉంటాడని, అతని వద్ద విద్యార్థికి సంబంధించిన సమాచారం మొత్తం ఉంటుందని అన్నారు. విద్యార్థి నాలుగు సంవత్సరములు శ్రద్ధగా చదివినచో అతని యొక్క వంద సంవత్సరాల జీవితం సుఖవంతంగా ఉంటుందని, అందువలన విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు తగిన విధంగా నడుచుకోవాలని, తల్లిదండ్రులతో సమావేశం ఏర్పరిచినప్పుడు తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు వివిధ దేశాలలో వివిధ స్థాయిలో పనిచేస్తున్నారని, మన దేశంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో ఉన్నత పదవులలో ఉన్నారని అన్నారు. విద్యార్థుల లక్ష్యాలకు అనుగుణంగా ఈ రోజు నుంచే చదవటం అలవాటు చేసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు ముఖ్యంగా పిల్లలకు ఖరీదైన మొబైల్ ఫోన్లు కొనివ్వరాదని, మొబైల్ ఫోను చదువు కోసము ఉపయోగించాలని ఉద్బోధించారు. తల్లిదండ్రులు విద్యార్థులు ప్రయత్నంలో ఎలాంటి లోపం ఉండరాదని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ కళాశాల యొక్క నియమ నిబంధనలను, కళాశాల లో ఉన్న వివిధ ప్రయోగశాలలు, లైబ్రరీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ల గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య మాట్లాడుతూ ఓరియంటేషన్ ప్రోగ్రాం అనేది తల్లిదండ్రులకు, విద్యార్థులకు మంచి సమాచారం ఇవ్వడానికి ఉద్దేశించినదని, విద్యార్థులు మంచిగా చదవాలని, విద్యార్థులు వివరిస్తున్న విషయాలను తల్లిదండ్రులు గమనించాలని, వాటికి అనుగుణంగా వ్యవహరి ంచారని, కళాశాలకు అప్పుడప్పుడు తప్పనిసరిగా రావాలని అన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. ఇంద్రనీల్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న ఎన్.సి.సి, నేషనల్ క్యాండిడేట్ క్రాఫ్ట్స్, ఎన్ఎస్ఎస్ నేషనల్ సర్వీస్ స్కీమ్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్, హ్యూమానిటీ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి. రాజేశ్వరరావు, ఉపాధి శిక్షణ అధికారిని డాక్టర్ కే. విజయలక్ష్మి , హుజురాబాద్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ఆరోగ్య పరిశుభ్రత పోషకాహార దినోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, బోయిన్పల్లి**

కోరం గ్రామములో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వేములవాడ ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్య పరిశుభ్రత పోషకాహార దినోత్సవంలా భాగంగా చొప్పదండి నియోజకవర్గం శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యం అధ్యక్షతన అంగన్వాడీ కేంద్రంలో అందించే పోషకాహారాన్ని అలాగే వ్యాధి నిరోధక టీకాలు సమయానికి ఇప్పించాలని, అంగన్వాడి కేంద్రం పరిధిలోగల వయసుకు తగిన బరువు లేని చిన్నారులకు అంగన్వాడీ కేంద్రం నుంచి అందించే అదనపు ఆహారాన్ని , బాలామృతం తల్లులుకు ఇంటి వద్ద కూడా అందించాలని తెలియజేశారు.గ్రామంలో ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని వ్యాధులుప్రభలే అవకాశాలు ఉన్నాయి కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే గర్భవతులకు శ్రీమంతం చిన్నారులకు అన్నప్రాసన ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహించరు.ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ చైర్మన్ తీపి రెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్ రావు, డి ఎం హెచ్ ఓ వసంతరావు , ఎమ్మార్వో పుష్పలత, సిడిపిఓ సౌందర్య, ఎంపీడీవో జయశీల, సిహెచ్ఓ బాలచందర్, సూపర్వైజర్స్ నిర్మల,హేమలత, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాజు, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్స్, ఆశ, గర్భవతులు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# యువత చేతిలోనే దేశ భవిత – డాక్టర్ బిఎన్. రావు

**సూర్య, హుజురాబాద్**



ఈనాటి యువతే ఈ దేశ భవితకు పునాది అని, అలాంటి యువత సన్మార్గంలో జ్ఞానాన్ని పొందితే బాగుంటుందని డాక్టర్ బిఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ బి. నరేందర్ రావు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయానికి పోటీ పరీక్షల కోసం 40 వేల రూపాయల విలువ గల తెలుగు అకాడమీ పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు విద్యార్థులు పోటీ పరీక్షలు అనేకం హాజరవుతుంటారని, వారికి సరి అయిన మెటీరియల్ లభించకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని, వారి ఇబ్బందిని తొలగించడం కోసం తాను ముందుకు వచ్చినట్లు తెలిపారు. గ్రంథాలయాల్లో సమగ్రమైన సమాచారం ఉంటుందని, దానికి తోడు తెలుగు అకాడమీ ఇతర పోటీ పరీక్షల కోసం అవసరమయ్యే మెటీరియల్ పరీక్షల కోసం సిద్ధపడే వారికి ఉంటే ఎంతో ఉపయోగకరమైనవని అన్నారు. యువత జ్ఞానాన్ని పొందితే ఆ జ్ఞానం ద్వారా సమాజం బాగుపడుతుందని, అందుకోసమే యువత అభివృద్ధి కోసం తమ ఫౌండేషన్ నాలుగు జిల్లాల్లోని గ్రంథాలయాలకు పోటీ పరీక్షల కోసం పోటి పడే అభ్యర్థులకు అవసరమయ్యే అనేక పుస్తకాలను అందజేశామని తెలిపారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్న విషయం ఫౌండేషన్ గుర్తించి వారికోసం పుస్తకాలను అందిస్తుందని అన్నారు. యువత కూడా గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకొని రాబోయే కాలంలో జరిగే పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆయన కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ యువత భవిత కోసం పోటీ పరీక్షల పుస్తకాలను ఉచితంగా అందజేయడం డాక్టర్ బిఎన్ రావు ఫౌండేషన్ గొప్పతనం అని అన్నారు. డిటిఎఫ్ నాయకులు వేల్పుల రత్నం మాట్లాడుతూ పోటీ పరీక్షలకు పోటీపడే అభ్యర్థులు ఈ పుస్తకాలను ఉపయోగించుకొని లబ్ది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, డాక్టర్ బి. రామలింగ రెడ్డి, డాక్టర్ తోగరు విద్యాసాగర్, లైబ్రేరియన్ కనక రత్నం, గంగిశెట్టి జగదీశ్వర్, ఎప్టి మునిరోద్దీన్, ప్రభాకర్, మార్త రవీందర్, మోరే సతీష్, అరువ్, శ్రావణి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత

**సూర్య, హుజురాబాద్**



వాతావరణ మార్పుల మూలంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న కారణంగా పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. బుధవారం హుజురాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల కలకత్తా లో అత్యాచారానికి గురైన ట్రైనీ డాక్టర్ మౌమిత దేబ్ నాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని పాలకవర్గం మౌనం పాటించింది.సమావేశంలో మొత్తం 19 అంశాలకు గాను 18 అంశాలు ఆమోదించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలలో భాగంగా రూ.79,600 లతో పారిశుద్ధ్య నిర్వహణకు వినియోగించే ట్రాక్టర్లు, ఆటో ట్రాలీలను రిపేరు చేయుటకు, రూ. 2,23,000 లతో బ్లీచింగ్, సున్నం బస్తాలు కొనుగోలు చేయుటకు రూ. 56,000 లతో ఫాగింగ్ మెషీన్లు రిపేరు చేయుటకు, రూ. 20,000 లతో నీరు నిల్వ ఉన్న చోట దోమల లార్వాలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ తయారు చేయుటకు వినియోగించాలని ఆమోదించగా, రాబోవు వినాయక నిమజ్జనము కొరకు వివిధ ఏర్పాట్లు చేయుటకు రూ. 8.50 లక్షల రూపాయలు, 12,00,000 లతో పట్టణములోని మూడు హాల్నాలలో మంచినీటి నిర్వహణ కొరకు వినియోగించే 350 ఎంఎం డయా గేటు వాల్వులను రిపేరు చేయుటకు, మంచినీటి ట్యాంక్ ల వద్ద మొరం చేయడానికి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వార్డు సభ్యులు, ఇంచార్జి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి. సాంబరాజు, టౌన్ ప్లానింగ్ అధికారి ఎండి. బషీర్, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అశ్వినీ గాంధీ, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, సీనియర్ సహాయకులు రషీద్ లు పాల్గొన్నారు.

## నేడు జరిగే ప్రభుత్వ వ్యతిరేక ర్యాలీలో పాల్గొనాలి

**సూర్య, వీణవంక**



రాష్ట్రపార్టీ పిలుపు మేరకు ఎలాంటి ఆంక్షలు లేని రైతు రుణమాఫీ చేయాలనీ హుజురాబాద్ నియోజకవర్గ స్థాయిలో ధర్నా కార్యక్రమం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులందరితో కలిసి ఉంటుందని మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. కాగా గ్రామాల నుండి అధిక మొత్తంలో రైతులతో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేకంగా భారీ నిరసన తెలిపి రైతులకు రుణమాఫీ అయ్యేలా పోరాడాలని, వీణవంక మండల రైతులతో ఉదయం 9 గంటలకు హుజురాబాద్ కౌశిక్ రెడ్డి నివాసానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

## పిఆర్టీయు మండల నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్**



ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్(టిఎస్) హుజురాబాద్ మండల నూతన అధ్యక్షులుగా టి. మాధవ రావు, ప్రధాన కార్యదర్శిగా కేతిరి భాగ్య రేఖ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి సహోదర్, రమేష్ లు తెలిపారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని జెడ్పిఎస్ బాలుర పాఠశాలలో ఎన్నికలు జరిగాయి. అసోసియేట్ అధ్యక్షులుగా అరిగేల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కంకణాల భాస్కర్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షులుగా సహీద సల్మా, కార్యదర్శిగా ఎం. మమత, మహిళా కార్యదర్శిగా ఎన్. పద్మ లు ఎన్నికైనట్లు వారు తెలిపారు.



## రుణమాఫీ పై బిజెపి ధర్నా

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు లేకపోయినా రుణమాఫీ చేయాలని కోరుతూ బుధవారం హుజురాబాద్ తహాశీల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతా%శీ%గానికి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి మాట తప్పిందని, కొద్ది మందికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. రైతుల ఓట్ల కోసం రుణమాఫీ హామీ ఇచ్చి నిబంధనల పేరుతో అనర్హులను చేసి రైతులకు దగా చేస్తుందని, ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా వర్తింప చేయాలని, రేషన్ కార్డు పేరుతో, ఐటీ పేరుతో, ఉద్యోగస్తుల పేరుతో, భార్యభర్తను వేరు చేసి తలా లక్ష ఎలాంటి షరతులతో రైతులను పథకానికి దూరంగా ఉంచేందుకు ప్రయత్నిస్తుందని, అదే జరిగితే భారతీయ జనతా పార్టీ రైతుల కోసం బీజేపీ పోరాటం చేస్తుందని, అందరికీ రెండు లక్షల స్కీమ్ వర్తించే దాకా విశ్రమించేది లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే లెక్కల ప్రకారం మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 47 లక్షల పైగా రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 22 లక్షల మందికి మాత్రమే 17, 934 కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరిగిందని, ఆర్థిక శాఖ మంత్రి 7000 కోట్లు మాత్రమే క్రెడిట్ అయినాయి అని చెప్పడం జరిగిందని, మిగతా రైతులందరికీ రుణమాఫీ కాలేదని అన్నారు. అసలు రైతుబంధు ఇవ్వాల్సిన ప్రభుత్వం రైతుబంధు పైసలను రుణమాఫీకి వాడుకొని రైతులను మరోపక్క మోసం చేసింది కాబట్టి ఇప్పటికైనా రెండు లక్షల రూపాయల రుణమాఫీ కి ఎవరైతే అర్హులు ఉన్నారో వాళ్ళందరికీ ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే రుణమాఫీ చేయాలని అన్నారు. తక్షణమే అర్హులైన పేదలందరికీ ఆరు గ్యారంటీలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యంరావు, మండల ప్రధాన కార్యదర్శి పారిపల్లి కొండారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కేసిరెడ్డి విజేందర్ రెడ్డి, నర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు ఇనుకొండ తిరుపతిరెడ్డి, రవీందర్, పంజాల లక్ష్మి, సంపత్ రెడ్డి, మండల సాయిబాబా, కొంకటి రమేష్, అంజిరెడ్డి, పాకాల నారాయణ రెడ్డి, బేతి తిరుపతిరెడ్డి, ముద్రపోయిన గాలయ్య, పరశు రాములు, తిరుపతి, రఘుపతి రెడ్డి, రాజేష్, నరెడ్ల ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమములో పాల్గొన్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య కమాన్‌పూర్**

కమాన్‌పూర్ మండలం పెంచికల్ పేట గ్రామానికి చెందిన దాడి మురళి నాన్న దాడి పోచయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి దశ దిన కార్యక్రమములో రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని వారిచిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపినారు.

## రాష్ట్రంలో హుజురాబాద్ డిపోకు 2వ స్థానం

**సూర్య, హుజురాబాద్**



రాఖీ పండుగ సందర్భంగా ప్రయాణికులకు సేవలు అందించిన రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపో హుజురాబాద్ డిపోకు రెండో స్థానం లభించినట్లు హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వి. రవీంద్రనాథ్ తెలిపారు. ఈనెల 19వ తేదీన హుజురాబాద్ డిపో బస్సులు 28,380 కిలోమీటర్లు తిరిగాయని, ఆ రోజు ఆదాయం 23,89,046 రూపాయలని అన్నారు. ఇందుకుగాను ఈపికె: 84.18, అక్యుపెన్సిరేషియో 148 శాతంగా నమోదు అయిందని ఆయన అన్నారు. కాగా రాఖీ పండుగ రోజు బస్సుల్లో ప్రయాణించిన మొత్తం 54,965 మంది కాగా మహిళా ప్రయాణీకులు 40,489 మంది ప్రయాణించారని ఆయన తెలిపారు. కరీంనగర్ జోన్ లో హుజురాబాద్ మొదటి స్థానంలో నిలువగా రాష్ట్రంలో రెండవ స్థానం అని ఆయన తెలిపారు.

## గనిలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యుల పాత్ర కీలకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



గనిలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యుల పాత్ర కీలకమని ఏపీఎ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సెంటినరీ కాలనీలోని ఎంవీటిసి కార్యాలయంలో అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ యొక్క వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులకు ఈ నెల 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకు పది రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను బుధవారం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.గనికి సంబం ధించిన వివిధ పని ప్రదేశాలను నిర్ణీత సమయాలలో తనిఖీ చేసి ప్రమాద అవకాశాలను సంబంధిత అధికారులు, సూపర్వైజర్ల దృష్టికి తీసుకెళ్లాలన్నా రు. అంతేకాకుండా సహచర ఉద్యోగులకు భద్రత పట్ల సరైన అవగాహన కల్పిస్తూ, భద్రత తో కూడిన విధులు నిర్వహించేలా వారిని ప్రోత్సహిం చాలన్నారు. ఈ శిక్షణా తరగతులలో మైన్స్ చట్టాలను అనుసరించి తీసుకో వాల్సిన చర్యలు, గనులలో భద్రతా పరికరాల వినియోగం, భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జి.ఎం బి.సత్యనారాయణ, మేనేజర్ మల్లన్న, ఎస్ఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా నలివేల రవి నియామకం

**సూర్య కరీంనగర్ టౌన్**



బి.సి సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామానికి చెందిన నలివెల రవిని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నాం ప్రకాష్ నియమించారు. నా నియామకానికి సహకరించిన కరీంనగర్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్‌కి, కరీంనగర్ జిల్లా యువజన సంఘం వర్కింగ్ పెసిడెంట్ మాదాసు సంజీవ్ పటేల్ కి, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజురాకేష్ చారికి కృతజ్ఞతలు ధాన్యవాదములు తెలియజేశారు. బీసీ ల సమస్యల పరిష్కరించుటకు నావంతు కృషి చేస్తానని, పెండింగ్ లో ఉన్న బీసీ రుణాలు సాధించేవరకు, బీసీల్లో ఉన్న అన్ని ఫెడరేషన్ల కు బడ్జెట్ కేటాయించే వరకు పొరడుతానని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 27% నుండి 42% పెంచే వరకు పోరాడుతానని నలివేలా రవి తెలిపారు.

## భారత్ బంద్ ప్రశాంతం

**సూర్య, హుజురాబాద్**

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా బుధవారం హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన భారత్ బంద్ ప్రశాంతంగా జరిగింది. భారత్ బంద్ సందర్భంగా పట్టణంలోని విద్యాసంస్థలు మూసివేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341 కు వ్యతిరేకంగా ఉన్నదని, వర్గీకరణ చేయాలంటే అది కేవలం పార్లమెంట్ ద్వారా ఆమోదం పొందాలి కానీ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341 కు వ్యతిరేకంగా, రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నదని అన్నారు. ఎస్సీ కులంలో కేవలం మాల, మాదిగ కాకుండా మిగతా 57 కులాలు ఉన్నాయని, గతంలో చెన్నయ్య నేతృత్వంలో ఐదుగురు ధర్మాసనం 2004 సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని, తీర్పు ఇవ్వడం జరిగినది, ఇప్పుడు కూడా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునరాలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సొల్లు బాబు, రాష్ట్ర కార్యదర్శి పసుల స్వామి, సొల్లు రాజు, కోడెం నర్సింగ్, కర్నే స్వామి, చౌడమల్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**- ఎల్లారెడ్డిపేట జర్నలిస్టుల డిమాండ్ - 25 న వేములవాడ లో జరిగే ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి**

**- ఐజేయు జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్**




**సూర్య, ఎల్లారెడ్డిపేట**

జగిత్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ చేస్తున్న ఆందోళనకు రాజన్న సిరిసిల్ల జిల్లా యూనియన్ తరపున ఎల్లారెడ్డిపేట మండల జర్నలిస్టులు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఐజేయు జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 25 న వేములవాడ లోని ఎస్ ఆర్ ఆర్ గ్రాండ్ హెూటల్లో ఉదయం 10 గంటలకు జరిగే ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ , ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఆత్మీయ సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జర్నలిస్టు మిత్రులందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎల్లారెడ్డిపేట జర్నలిస్టు ల సమావేశం బుధవారం జరిగింది ఈ సమావేశానికి ఐజెయు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఎండి మజీద్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టు లతో పాటు ఎల్లారెడ్డిపేట జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని జిల్లా అధ్యక్షులు సంతోష్ ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రేటరీ మహేష్ , ఎల్లారెడ్డిపేట జర్నలిస్టులు బండారి బాల్ రెడ్డి, దుంపేటి గౌరీ శంకర్ , కొండ్లేపు జగదీష్, కందుకూరి రవీందర్ ,కట్టెల బాబు , షరీఫ్, శ్యామంతుల అనిల్ కుమార్, చేట్కూరి కృష్ణమూర్తి గౌడ్, శ్రీ రామోజీ ప్రవీణ్ , మనోజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముఠా అరెస్ట్

**- 4000 మొబైల్ ఫోన్లు, మూడు బైక్ లు స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**సూర్య-గోదావరిఖని:**

సైబర్ నేరాల్లో వినియోగించేందుకు పని చేయని పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు రామగుండం పోలీస్ కమీషనరేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఒక ప్రకటన లో తెలిపారు. బుధవారం ఎన్టీపిసి మేడిపల్లి ఏరియాలో బీహార్ కు చెందిన కొంతమంది వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ సైబర్ నేరాల కోసం పాత మొబైల్ ఫోన్లను తక్కువ ధరకు ప్రజల నుంచి కొనుగోలు చేసి ప్లాస్టిక్ వస్తువులు ఇవ్వడం జరుగుతుందని సీసీపీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బందికి సమాచారం పన్నింది అందింది. వెంటనే సీసీపీఎస్ ఎస్.హెచ్.ఓ కృష్ణ మూర్తి తన సిబ్బంది తో కలిసి మేడిపల్లి ఏరియాలో గాలించగా అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచ్చరించారు. ఈ విచారణలో వారి పేర్లు మహ్మద్ షమీమ్, అబ్దుల్ సలాం, మహ్మద్ ఇఫ్తికార్ గా తెలియడంతో పాటు వీరు బీహార్ లోని హతియా దియారా నివాసులుగా పోలీసులు గుర్తించారు. వీరి వద్ద నుంచి దాదాపు 4 వేల పాత మొబైల్ ఫోన్లు ఉన్న మూడు గోనె సంచులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు పాత మొబైల్ ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు అమ్మకూడదని ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి తెలిపారు. పాత ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయిస్తే వాటిని సైబర్ మోసాలకు ఉపయోగించే అవకాశం ఉందని, డివైజ్ ఐడెంటిటీ కారణంగా అమ్మకం దారులు కూడా నేరాలకు పాల్పడే అవకాశం ఉందని అనుమానం వస్తుందని హెచ్చరించారు.

# ఘనంగా జాతీయ వృద్ధుల దినోత్సవం

**సూర్య, హుజురాబాద్.**

జాతీయ వృద్ధుల దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం హుజరాబాద్ లో పలువురు వృద్ధులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జీవిత చరమాంకంలో ఉన్న తాము తమ అనుభవాలను రేపటి తరానికి అందిస్తామని అన్నారు. వయసుకే వృద్ధులము కానీ మానసిక శక్తికి కాదని వారన్నారు. తమ ఆలోచనలను సమాజానికి ఉపయోగపడేటట్లు సూచనలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజనులు సాదుల రవీందర్ బాబు, మునీరుద్దీన్, సారంగపాణి, రామిడి జన్నయ్య, కొలిపాక సారయ్య, ప్రకాష్, విద్యానంద్, ముక్క మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**- రైతుకు తప్పిన పెను ప్రమాదం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని వెన్నంపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. బుధవారం ఆ గ్రామానికి చెందిన రైతు బండి రమేష్ ఓ రైతుకు చెందిన పత్తిలో ఎడ్లతో గుంటుక కొడుతుండగా పత్తిలోని విద్యుత్ స్తంభంకు ఏర్పాటుచేసిన సపోర్టు వైరుకు ఎద్దు తగలగా విద్యుత్ ప్రసరించి అక్కడికక్కడే ఎద్దు మృతి చెందింది. గుంటుక కొడుతున్న బండి రమేష్ విద్యుత్ షాక్ ప్రమాదం నుంచి బయటపడి ప్రాణాలతో ఉన్నాడు. ఎద్దు విలువ సుమారు రూ 50 వేలు ఉంటుందని బాధితుడు రమేష్ తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి ఎద్దు మృతి చెందిన రమేష్ ను ఆదుకోవాలని ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ జెట్టి దేవన్న కోరారు.




# ఆడపిల్లలకు రక్షణ కల్పించాలంటూ విద్యార్థినిల నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**

కలకత్తాలో జరిగిన మానవీయ సంఘటనకు నిరసనగా సిరిసిల్ల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినుల ఆధ్వర్యంలో కలకత్తాలోని ఆర్ జి మెడికల్ కళాశాలలో పీజీ ట్రైనీ వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచార,హత్య ఘటనను నిరసిస్తూ కళాశాల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఆడపిల్లల భద్రత గురించిన ప్లకార్డ్ లతో,నినాదాలతో ర్యాలీ చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఇంటర్ విద్యాధికారి వై. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆడపిల్లలపై జరుగుతున్న అమానుష ఘటనలను సమాజంలో ప్రతి ఒక్కరు ఖండించాలని,మహిళలపై,బాలికలపై జరుగుతున్న అత్యాచార,హత్య ఘటనలను నిరసిస్తూ తమ హక్కులకొరకై ర్యాలీ నిర్వహించిన ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ జి.వనజ కుమారి మాట్లాడుతూ మహిళలపై జరుగుచున్న అనేక దురాఘాతాలను సభ్య సమాజం ఖండించాలని,తప్పుపని చేసిన నేరస్థులకు వెంటనే ఉరిశిక్ష విధించేలా ప్రభుత్వాలు,న్యాయస్థానాలు కృషి చేయాలని అప్పుడే తప్పు చేయకూడదనే ఆలోచన రావడం వల్ల ఇలాంటి అమానుష సంఘటనలను తగ్గించవచ్చుని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ సీతారామాంజనేయులు,నవీన్ రెడ్డి,ప్రవీణ్ కుమార్, జబీఉల్లా,గంగరాజు,సునీత, అఫ్రోజ్ సుల్తానా, ఆఫీస్ సిబ్బంది స్వప్న,ఆశిరెడ్డి, ప్రకాష్,రహీం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 జిఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆర్జీ-2 ఏరియా వర్క్ షాప్ లో సూపరింటెండింగ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న ఎ.వెంకట్రామ్ రెడ్డి శ్రీరాంపూర్ ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్జీ-2 ఏరియా వర్క్ షాప్ లో సూపరింటెండింగ్ ఇంజనీర్ గా పనిచేస్తూ ఆర్జీ-2, ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో వారు అందించిన సేవలు మరువలేనివని, విధి నిర్వహణలో నీతితో, అంకితభావంతో పని చేసి అందరి మన్ననలు పొందారని, ముమ్ముందు అదే పనితీరు కనబరిచి మంచి పేరు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం బి.సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, అధికారులు ఎర్రన్న, టి.రఘురాం, పి.డి.సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలని వినతి

**సూర్య వేములవాడ**

వేములవాడ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వర్తిస్తున్న ఆరోగ్యశ్రీలోని ఆరోగ్య మిత్రలు బుధవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సూపరింటెండెంట్ పెంచలయ్యకు సమ్మె పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తమసమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిపరిష్కరించాలని కోరారు. ఆరోగ్య మిత్రలను గుర్తిస్తూ వేతనం పెంచడమే కాకుండా పదోన్నతి కల్పించాలని వేడుకున్నారు.



# సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా వృద్ధాశ్రమాన్ని సందర్శించిన న్యాయమూర్తులు

**సూర్య ఇల్లందకుంట**

సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా హుజురాబాద్ కు చెందిన న్యాయ మూర్తులు అలేఖ్య , పద్మ సాయి, జి. స్వాతిలు ఇల్లందకుంట శ్రీ రామ సాయి మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్- (వృద్ధాశ్రమాన్ని) ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ గౌరవ అధ్యక్షులు బచ్చు భాస్కర్, అధ్యక్షులు ఎలిమిళ్ళ రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బచ్చు శివకుమార్ , డైరెక్టర్లు మల్లికార్జున్, కే. గణపతి రెడ్డి,బచ్చు తిరుపతి,, బచ్చు సురేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అలేఖ్య మాట్లాడుతూ సమాజంలో నేడు ఉమ్మడి కుటుంబాలు తెరమర్గిపోయి న్యూక్లియర్ ఫ్యామిలీస్ గా మారడంతో వృద్ధుల భవిష్యత్తు ఆగమ్య గోచారం అవుతుందని దీనిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. వృద్ధుల సంక్షేమం కోసం వృద్ధుల హక్కుల రక్షణ కోసం ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేసిందని ఎవరికి ఇలాంటి ఇబ్బందులు జరిగిన ఆర్డిఓ ను గాని కోర్టులను గాని సంప్రదించవచ్చని, కోర్టు ఆధ్వర్యంలో లీగల్ ఏడ్ సర్వీస్ ఉచితంగా న్యాయ సహాయాన్ని అందిస్తుందని ఆమె వివరించారు. వృద్ధులకు శారీరకంగా మద్దతుతో పాటు మానసికమైనటువంటి ఉల్లాసం కలిగించే విధంగా ప్రవర్తించాలని ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉంటున్న వృద్ధులందరితో ముచ్చటించి వారి బాగోవులను అడిగి తెలుసుకుని ఆశ్రమ నిర్వాహకులను అభినందించారు.

# వేణుగోపాల స్వామి దేవాలయంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోనీ 700 సంవత్సరాల పురాతన శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో భూసాల కమల సత్యనారాయణ స్వామి మరియు వారి కుమారుడు శ్రీనివాస్ నాయుడు రమ్య సహకారంతో నవగ్రహ మండప నిర్మాణం విగ్రహాల దాత సహకారంతో శ్రీ సంతాన వేణుగోపాలస్వామి అర్చకులు కంజర్ల సాగర్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి తెలిపారు. గురువారం రోజున ఉదయం 8.00 గంటలకు నూతన నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ యొక్క కార్యక్రమానికి కలవచర్ల గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని కోరారు.